CELEBRATING 11TH YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 109 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : కాకినాడ | గురువారం 25 డిసెంబర్ 2025 | వెల : 1/-రూ ॥
VOLUME :9 ISSUE : 109 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : KAKINADA | THU 25 DECEMBER 2025 | PRICE : 1/- RS
Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## ఇండిగో సంక్షోభం తర్వాత కేంద్రం కీలక నిర్ణయం:
# మూడు కొత్త ఎయిర్‌లైన్స్‌కు గ్రీన్ సిగ్నల్

- దేశీయ విమానయాన రంగంలోకి మూడు కొత్త సంస్థలు
- శంఖ్ ఎయిర్, అల్ హింద్ ఎయిర్, ఫ్లైఎక్స్‌ప్రెస్‌కు ఎన్ఓసీలు జారీ
- ఇటీవలి ఇండిగో సంక్షోభం నేపథ్యంలో పెరిగిన పోటీ ఆవశ్యకత
- విమానయాన రంగంలో గుత్తాధిపత్యాన్ని తగ్గించేందుకు కేంద్రం చర్యలు
- మరిన్ని సంస్థలను ప్రోత్సహిస్తున్నామని మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి



వివరాలు 2లో..

# అరుణాచల్ చైనా 'కోర్ ఇంట్రెస్ట్'లో భాగమే

- నాయకత్వ పరిధిని మరింత విస్తరించాలని చైనా భావిస్తున్నట్లు తెలిపిన పెంటగాన్
- తైవాన్, సెంకాకులతో పాటు అరుణాచల్ ప్రదేశ్‌లు బీజింగ్ ప్రణాళికల్లో భాగమని వెల్లడి
- చైనా జాతీయ పునరుజ్జీవానికి ఈ భూభాగాలు కీలకమని చైనా భావిస్తోందని నివేదిక



పెన్ పవర్ డెస్క్:అరుణాచల్ ప్రదేశ్ తమకెంతో ముఖ్యమని, రాజీపడని ప్ర యోజనాల్లో ఒకటని చైనా భావిస్తోందని అమెరికా కాం గ్రెస్‌కు సమర్పించిన నివేదికలో పెంటగాన్ పేర్కొంది. 2049 నాటికి జాతీయ పునరుజ్జీవనాన్ని సాధించాలనే లక్ష్యంతో చైనా ఉందని నివేదిక వెల్లడించింది. అంతేకా కుండా, చైనా తన నాయకత్వ పరిధిని విస్తరించాలని భావిస్తున్నట్లు

వివరాలు 2లో..

# మాట నిలబెట్టుకున్న పవన్ కల్యాణ్..

## మూడేళ్ల హామీ నెరవేర్చిన డిప్యూటీ సీఎం



- ఇచ్చిన మాట ప్రకారం ఇండ్ల నాగేశ్వరమ్మను కలిసిన జనసేనాని
- ఆమెకు రూ.50 వేల సాయం, మనవడి చదువుకు రూ.లక్ష ప్రకటన
- ప్రతి నెలా రూ.5 వేల వ్యక్తిగత సహాయానికి హామీ ఇచ్చిన పవన్
- ఇప్పటం గ్రామంలో భావోద్వేగ వాతావరణం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ గుంటూరు జిల్లా ఇప్పటం గ్రామాన్ని సందర్శించారు. మూడేళ్ల క్రితం ఇచ్చిన హామీ మేరకు అక్కడ నివసిస్తున్న వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మను ఆయన కలిశారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న పవన్ కల్యాణ్, ఆప్యాయంగా ఆమెను ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరమ్మకు రూ.50 వేల ఆర్థిక సహాయం అందిస్తానని, ఆమె మనవడి విద్య కోసం మరో రూ.లక్ష అందజేస్తానని పవన్ కల్యాణ్ ప్రకటించారు.

వివరాలు 2లో..



## ప్రతిసారి రేట్లు పెంచడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయి

- సినిమా టికెట్ల రేట్లపై కీలక సమావేశం.. ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ ఏమన్నారంటే..!
- సినీ ప్రముఖులు, ఉన్నతాధికారులతో కందుల దుర్గేశ్ సమావేశం
- అప్పటికప్పుడు ధరలు పెంచుకోకుండా సమగ్ర విధానాన్ని తీసుకొస్తామన్న మంత్రి

పెన్ పవర్ డెస్క్:భారీ బడ్జెట్ తో తెరకెక్కే చిత్రాలకు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు ప్రీమియర్ షోలకు, టికెట్ ధరలు పెంచుకోవడానికి అనుమతిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ప్రభుత్వ

వివరాలు 2లో..

# 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

- స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనపై సీఎం చంద్రబాబు సమీక్ష
- 20 లక్షల ఉద్యోగాల కల్పనే మొదటి ప్రాధాన్యత అని స్పష్టీకరణ
- పది సూత్రాలను పది మిషన్లుగా అమలు చేయాలని అధికారులకు ఆదేశం
- నీటి భద్రత, వ్యవసాయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన
- 'మేడ్ ఇన్ ఆంధ్ర' బ్రాండ్‌ను ప్రపంచవ్యాప్తం చేయాలని దిశానిర్దేశం



పెన్ పవర్ డెస్క్:స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్య సాధన కోసం రూపొందించిన పది సూత్రాలను పది మిషన్లుగా స్వీకరించి పనిచేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. పాలనలో వేగాన్ని పెంచి, ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు ప్రతి ప్రభుత్వ శాఖ పనితీరును తెలిపే ప్రత్యేక సూచికలను (ఇండికేటర్లు) సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. సచివాలయంలో ఇవాళ ఆయన స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు, పది సూత్రాల అమలుపై నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే అత్యంత ప్రాధాన్యతాంశమని స్పష్టం చేశారు. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఉద్యోగాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని సూచించారు. జీరో పావర్టీ మిషన్‌లో భాగంగా రాష్ట్రంలోని 30 లక్షల పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా కలిగే ప్రయోజనాన్ని అంచనా వేయాలని, ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు.నీటి భద్రతను కీలక మిషన్‌గా పరిగణించి, నీటి వనరుల సమర్థ వినియోగంపై దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు తెలిపారు. నీటి ఆడిట్ నిర్వహించాలని, వివాదాలకు తావులేకుండా చూడాలని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు సస్యశ్యామలంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు పటిష్టమైన కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు.'మేడ్ ఇన్ ఆంధ్ర' బ్రాండ్‌ను ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సహించాలని, అరకు కాఫీ తరహాలో రాష్ట్ర ఉత్పత్తులకు నాణ్యతతో కూడిన గుర్తింపు తీసుకురావాలని సీఎం సూచించారు. రవాణా వ్యయాన్ని తగ్గించేందుకు లాజిస్టిక్స్ మాస్టర్ ప్లాన్, స్వచ్ఛాంధ్ర కోసం సర్క్యులర్ ఎకానమీ, సాంకేతికత వినియోగంతో పౌర సేవలను సులభతరం చేయడం వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విశాఖ ఆఫీస్ అటెండర్‌కు రూ. కోటి ఆస్తులు..
# ఏసీబీ సోదాల్లో షాకింగ్ నిజాలు

- అటెండర్ ఇంట్లో రూ. కోటి విలువైన స్థిర, చరాస్తుల గుర్తింపు
- సూపర్‌బజార్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏసీబీ సోదాల్లో బయటపడ్డ ఆస్తులు
- జూనియర్ అసిస్టెంట్, సబ్‌రిజిస్ట్రార్ ఇళ్లలో కీలక పత్రాల స్వాధీనం

పెన్ పవర్ డెస్క్:విశాఖపట్నం జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి ఎంత లోతుగా పాతుకుపోయిందో ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) సోదాల్లో బయటపడుతోంది. నవంబర్ నెలలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో చేపట్టిన

వివరాలు 2లో..



# ఆకాశమే హద్దు

## ఇస్రో 'బాహుబలి' ఘనవిజయం!

- నింగిలోకి అతిపెద్ద కమ్యూనికేషన్ శాటిలైట్
- అంతరిక్షం నుంచి నేరుగా మొబైల్‌కు ఇంటర్నెట్
- ఢీకొనే ముప్పు తప్పించేందుకు 90 సెకన్ల పాటు నిలిపివేత
- తర్వాత విజయవంతంగా ప్రయోగం

పెన్ పవర్ డెస్క్:భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో మైలురాయిని అధిగమించింది. తన అత్యంత శక్తిమంతమైన 'బాహుబలి' రాకెట్ ఎల్వీఎం3-ఎం6 ద్వారా అమెరికాకు చెందిన 'బ్లూబర్డ్ 6' (బ్లూబర్డ్ బ్లాక్-2 ఎఫ్ఎం1-6) ఉపగ్రహాన్ని బుధవారం విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుంచి జరిగిన ఈ ప్రయోగం భారతీయ అంతరిక్ష రంగ చరిత్రలో అతిపెద్ద వాణిజ్య విజయంగా నిలిచిపోయింది. ఉదయం 8:55 గంటలకు రెండో లాంచ్ ప్యాడ్ నుంచి 43.5 మీటర్ల ఎత్తున్న ఎల్వీఎం3 రాకెట్ గంభీరంగా నింగిలోకి ఎగిసింది. ప్రయాణం మొదలైన 15 నిమిషాలకే లక్ష్యానికి చేరుకుని, భూమికి 520 కిలోమీటర్ల ఎత్తులో ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టింది. 6,100 కిలోల బరువున్న ఈ బ్లూబర్డ్ ఉపగ్రహం భారత గడ్డపై నుండి ప్రయోగించిన అత్యంత భారీ

వివరాలు 2లో..

# కేసీఆర్ వ్యాఖ్యలపై ఏపీ మంత్రి పార్థసారథి ఫైర్

- ఏపీకి వస్తున్న పెట్టుబడులపై కేసీఆర్ వ్యాఖ్యలను తప్పుబట్టిన పార్థసారథి
- ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే కుదరదని మండిపాటు
- రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలనేదే చంద్రబాబు లక్ష్యమని వ్యాఖ్య



వివరాలు 2లో..

# టీటీడీలో అక్రమాలను వెలికితీస్తున్నాం

- జగన్ పాలనలో తిరుమలలో ఘోరాలు జరిగాయన్న మంత్రి జనార్ధన్ రెడ్డి
- లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడటంపై తీవ్ర విమర్శలు
- టీటీడీలో గత ప్రభుత్వ అక్రమాలను ప్రక్షాళన చేస్తున్నామన్న మంత్రి
- కూటమి ప్రభుత్వ పనితీరుకు ప్రజల నుంచి అపూర్వ స్పందన
- పెట్టుబడిదారులను భయపెట్టేలా ప్రతిపక్షం తీరు ఉందని ఆరోపణ
- సంక్రాంతి నాటికి రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లే లక్ష్యం

వివరాలు 2లో..



## వైఎస్ జగన్‌కు అస్వస్థత..
# పులివెందుల కార్యక్రమాల రద్దు

- జ్వరంతో బాధపడుతున్న జగన్
- వైద్యుల సూచనతో విశ్రాంతి
- కోలుకున్న తర్వాత తిరిగి కార్యక్రమాలు

వివరాలు 2లో..



## ఆరావళి మైనింగ్‌పై వెనక్కి తగ్గిన కేంద్రం..
# రాష్ట్రాలకు కీలక ఆదేశాలు

- ఆరావళి పర్వతాల్లో కొత్త మైనింగ్ లీజులపై పూర్తి నిషేధం విధించిన కేంద్రం
- రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ఆదేశాలు



- ఢిల్లీ నుంచి గుజరాత్ వరకు విస్తరించిన పర్వతశ్రేణికి వర్తింపు
- సుస్థిర మైనింగ్ కోసం ప్రత్యేక ప్రణాళిక రూపకల్పనకు ఐసీఎఫ్ఆర్ఈకి బాధ్యత
- ఇప్పటికే ఉన్న గనులపై మరింత కఠిన నిబంధనలు అమలు

వివరాలు 2లో..



# చలిలో పొలం పనుల్లో పరిటాల సునీత

- వెంకటాపురంలోని వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన సునీత
- పనుల్లో నిమగ్నమైన కూలీలతో మమేకమైన వైనం
- వ్యవసాయంలో ఉండే తృప్తి మరెక్కడా ఉండదన్న సునీత

వివరాలు 2లో..




# వందకు వంద ఫలితాలు సమాజ పతనానికి సంకేతం

ప్రతి విద్యా సంవత్సరాంతంలో వినిపించే ఒకే ఒక డిమాండ్... వందకు వందశాతం ఫలితాలు. ఈ సంఖ్యే నాణ్యతకు ప్రమాణంగా మారిపోయింది. కానీ ఈ ఫలితాల వెనుక దాగి ఉన్న మౌన త్యాగం... పిల్లల బాల్యం, వారి మానసిక ఆరోగ్యం, వారి హక్కులు. మార్కులే ప్రధాన ప్రమాణంగా మారినప్పుడు, పిల్లాడు నేర్చుకునే మనిషిగా కాకుండా ఒక గణాంకంగా మారుతున్నాడు. ప్రశ్నలు అడగడం అనే తన సహజ గుణాన్ని జిజ్ఞాసను కోల్పోతున్నాడు. ప్రశ్నలు అడగడం వాటికి సమాధానాలు అన్వేషిస్తూ సాగడం అనే చర్య ఒక వృథా ప్రయాసగా మారిపోయిన ఈ తరుణంలో , తప్పులు చేయడం వైఫల్యం పొందడం తద్వారా కొత్త జ్ఞానాన్ని సంపాదించడం అనే విషయం ఒక పనికిమాలిన పనిగా తీర్చిదిద్దబడిన నేటి పరిస్థితులలో, పిల్లవాడు తన స్వతః జ్ఞానాన్ని తానే తొక్కివేసుకుంటున్నాడు. తక్కువ మార్కులు నేరంగా పరిగణింపబడుతున్న ఈ సమాజంలో, ఫెయిల్ అవ్వడం క్షమించరాని అవమానంగా మారిన ఇవాల్టి రోజున పిల్లవాడు తనకేం కావాలో తానే తేల్చుకోలేక అనేక పక్కదారులు పడుతున్నాడు. చివరికి బాల్యాన్ని, భవిష్యత్తును రెండింటినీ కోల్పోతూ ఒక భరించలేని ఆవేశాలకు, అర్థంపర్థం లేని ఆలోచనలకు బానిసలా మారుతున్నాడు. ఇది విద్యను భయంతో నడిపించే విధానంగా మార్చడం వలన కలిగిన ఒక దుష్ఫలితం. ఇది బాలల హక్కుల ఆత్మకు విరుద్ధం. ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల కన్వెన్షన్ (యుఎన్‌సిఆర్‌సి) ప్రకారం ప్రతి పిల్లాడికి భయపడకుండా నేర్చుకునే హక్కు ఉంది. ఆర్టికల్ 28 విద్య హక్కును, ఆర్టికల్ 29 విద్య యొక్క అసలైన లక్ష్యాన్ని ఇంకా స్పష్టంగా నిర్వచిస్తాయి. విద్య లక్ష్యం కేవలం మార్కులు కాదని బీ పిల్లవాడి వ్యక్తిత్వం, ఆలోచనా శక్తి మానసిక–శారీరక సామర్థ్యాల సంపూర్ణ అభివృద్ధి దిశగా ఆ లక్ష్యం సాగాలని . అయితే నేటి పరీక్షా కేంద్రిత వ్యవస్థలో ఈ లక్ష్యం క్రమంగా మసకబారుతోంది, లక్ష్యం దిశనూ మార్చుకుంటోంది. యుఎన్‌సిఆర్‌సి ఆర్టికల్ 31 ప్రకారం పిల్లాడికి ఆడుకునే, విశ్రాంతి తీసుకునే హక్కు ఉంది. కానీ నేటి టైం టేబుల్‌లో ఈ హక్కు దాదాపు కనుమరుగైంది. సిలబస్ భారం, పరీక్షల ఒత్తిడి మధ్య బాల్యం నిశ్శబ్దంగా తొక్కబడుతోంది. ఆడుకోవడం టైం వేస్ట్‌గా ముద్ర వేయబడితే, పిల్లాడి మానసిక ఆరోగ్యం ఎవరి బాధ్యత? తద్వారా పిల్లవాడు కోల్పోతున్న శారీరక ఎదుగుదలకు ఎవరు మూల్యం చెల్లించాలి? అలాగే ఆర్టికల్ 12, 19లు పిల్లాడి గౌరవం, భద్రత, తన అభిప్రాయం చెప్పే హక్కును గుర్తు చేస్తాయి. కానీ మార్కుల ఆధారిత విద్యలో పిల్లాడి స్వరం వినిపించడం లేదు. ఉపాధ్యాయుడిపై ఫలితాల బాధ్యత మోపబడుతున్నప్పటికీ, బాల్యానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించే స్వేచ్ఛ మాత్రం ఇవ్వబడటం లేదు.) ఈ మొత్తం చర్చలో తరచూ మరిచిపోతున్న మరో ముఖ్యమైన అంశం..ఉపాధ్యాయుడి పాత్ర. బాలల హక్కుల పరిరక్షణలో ఉపాధ్యాయుడు కీలకమైన స్థానం కలిగిన వ్యక్తి. యుఎన్‌సిఆర్‌సి స్ఫూర్తి ప్రకారం ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు చెప్పేవాడు కాదుబీ పిల్లాడి భద్రత, గౌరవం, అభివృద్ధిని కాపాడే బాధ్యత కలిగిన మార్గదర్శి. కానీ నేటి ఫలితాల కేంద్రిత వ్యవస్థలో ఉపాధ్యాయుడి పాత్ర తీవ్రమైన ఒత్తిడికి లోనవుతోంది. పిల్లవాడిని వాడి స్వచ్ఛ జీవితంలో నుంచీ పెకలించి ఒక అదనపు మోతలా చదువును రుద్దే వ్యక్తిలా నేటి ఉపాధ్యాయుడు మార్చబడ్డాడు.

వందకు వంద ఫలితాల డిమాండ్ ఉపాధ్యాయుడిని బోధకుడిగా కాకుండా, ఫలితాలు ఉత్పత్తి చేసే నిర్వాహకుడిగా మారుస్తోంది. విద్యార్థి వెనుకబడ్డప్పుడు, కారణాలను విశ్లేషించకుండానే, నేరుగా బాధ్యత ఉపాధ్యాయుడిపై మోపుతున్నారు. తల్లిదండ్రుల నిర్లక్ష్యం, సమాజపు ఒత్తిడి, పిల్లల మానసిక స్థితి వంటి అంశాలు పక్కకు నెట్టివేయబడి, "ఫలితాలు రాలేదు" అన్న ఒకే ఒక్క ప్రమాణంతో ఉపాధ్యాయుడి సామర్థ్యాన్ని కొలవడం పరిపాటిగా మారింది. ఈ పరిస్థితుల్లో ఉపాధ్యాయుడు బాల్యానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించాలనుకున్నా, భయంలేని తరగతి గదిని నిర్మించాలనుకున్నా, వ్యవస్థ అతనికి ఆ స్వేచ్ఛ ఇవ్వడం లేదు. సిలబస్ పూర్తి చేయాలి, పరీక్షల కోసం డ్రిల్ చేయాలి, ఫలితాలు మెరుగుపరచాలి.. ఇవే ప్రధాన ఆదేశాలుగా మారాయి. ఫలితంగా, పిల్లవాడి భావోద్వేగాలు, అభిప్రాయాలు, ఆడుకునే హక్కు వంటి అంశాలు ద్వితీయ స్థాయికి నెట్టబడుతున్నాయి. ఇది ఉపాధ్యాయుడికి కూడా ఒక మానసిక సంఘర్షణ. ఒక వైపు బాలల హక్కులను గౌరవించాలనే వృత్తి ధర్మం, మరో వైపు ఫలితాల ఒత్తిడి. ఈ ద్వంద్వ బాధ్యతల మధ్య ఉపాధ్యాయుడు కూడా తన వృత్తి ఆనందాన్ని కోల్పోతున్నాడు. బాల్యాన్ని కాపాడే కాపలాదారుడిగా ఉండాల్సిన ఉపాధ్యాయుడు, అనుకోకుండా బాల్యాన్ని తొక్కే వ్యవస్థలో ఒక పావుగా మారిపోతున్నాడు. కాబట్టి బాలల హక్కుల పరిరక్షణ గురించి, వారి విద్యా సామర్థ్య ఫలితాల గురించి మాట్లాడేటప్పుడు ఉపాధ్యాయులను నిందించడం కాదుబీ వారికి అవసరమైన మద్దతు, స్వేచ్ఛ, విశ్వాసం కల్పించడం అత్యవసరం. ఉపాధ్యాయుడికి బాల్యాన్ని గౌరవించే విద్యను అమలు చేసే అవకాశం ఇస్తేనే, విద్యార్థి మానసిక స్థితిని అర్థంచేసుకుని తదనుగుణంగా బోధన చేసే అవకాశం కల్పిస్తేనే ఐక్యరాజ్యసమితి బాలల హక్కులు నిజంగా తరగతి గదిలో ఆచరణలోకి వస్తాయి. లేకపోతే, వందకు వంద ఫలితాల కోసం సాగుతున్న పోటీలో, పిల్లలతో పాటు ఉపాధ్యాయులూ ఓడిపోయే ప్రమాదం ఉంది. వందకు వంద ఫలితాలు తప్పు కావు. అవి నిశ్చింతతో కూడుకున్న, ఆనందమయ అవకాశాల ఫలితంగా, నిర్భయ లోకంలో సాధించబడాలి అంతేకానీ ఇష్టంలేని తప్పనిసరి వ్యాపకంగా మారి భయంతో, అవమానంతో, మానసిక ఒత్తిడితో సాధించబడితే, అవి విద్యా విజయాలు కాకుండా బాల్య హక్కుల ఉల్లంఘనలుగా మారతాయి. పరీక్షలో పాస్ అయిన పిల్లాడు, జీవితాన్ని ఎదుర్కొనే ధైర్యం కోల్పోతే సమాజం నిజంగా గెలిచినట్టేనా!? అన్న ప్రశ్న ఎదురవుతోంది. పరీక్షలలో ఉత్తీర్ణత సాధించలేని విద్యార్థి లేదా వంద శాతం ఫలితాలు సాధించలేని పాఠశాల పైన ప్రకటించబడుతున్న నిర్లక్ష్య చూపు ఏ సమాజ పతనానికి సంకేతంగా మారుతోంది, అది ఏ దిశగా వ్యవస్థను తీసుకువెళుతోంది!? మనమే ఆలోచించుకోవాలి. కాబట్టి అవసరం వందకు వంద మార్కులుకాదుబీ వందకు వందశాతం ఉత్తీర్ణతా కాదు. వందకు వంద శాతం బాల్యానికి గౌరవం. బాల్యం కోల్పోయిన సమాజం, చివరికి మనుషులనే కోల్పోతుంది. ఈ నిజాన్ని గుర్తించే సమయం ఇదే. విద్యా వ్యవస్థ మారాల్సిన అవసరమూ ఇప్పుడే.

## విశాఖ ఆఫీస్ అటెండర్‌కు రూ. కోటి ఆస్తులు.. ఏసీబీ సోదాల్లో షాకింగ్ నిజాలు

- మొదటి పేజి తరువాయి

తనిఖీల దర్యాప్తు కొనసాగుతున్న క్రమంలో విస్తుపోయే అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ దర్యాప్తులో భాగంగా నిన్న ఏసీబీ అధికారులు పలువురు ఉద్యోగుల నివాసాల్లో సోదాలు నిర్వహించారు.సూపర్‌బజార్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న ఆనంద్‌కుమార్ ఇంట్లో ఏసీబీ అధికారులు సుమారు రూ. కోటి విలువైన స్థిర, చరాస్తులను గుర్తించి షాక్‌కు గురయ్యారు. ఒక అటెండర్ స్థాయిలో పనిచేసే వ్యక్తి ఇంత భారీ ఆస్తులు ఎలా కూడబెట్టాడనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అదే కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సుధారాణి నివాసంలోనూ దాదాపు కోటి రూపాయల విలువైన ఆస్తులకు సంబంధించిన పత్రాలను అధికారులు గుర్తించారు.ఇక సబ్‌రిజిస్ట్రార్ మోహనరావు నివాసంలోనూ స్థిరాస్తులు, చరాస్తులకు సంబంధించిన కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల్లో నగదు, బంగారు ఆభరణాలు, రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ముఖ్యమైన పత్రాలు లభించడంతో అధికారులు దర్యాప్తును మరింత విస్తృతం చేశారు.ముందుగా నవంబర్ 5న సూపర్‌బజార్ కార్యాలయంతో పాటు పెదగంట్యాడ, మధురవాడ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఏసీబీ అధికారులు, లెక్కల్లో చూపని నగదును స్వాధీనం చేసుకున్నారు. రెండు రోజుల పాటు కీలక డాక్యుమెంట్లను పరిశీలించిన అనంతరం, మంగళవారం ఒకేసారి నాలుగు చోట్ల సిబ్బంది ఇళ్లలో సోదాలు చేపట్టారు. ఈ దాడులు ప్రభుత్వ కార్యాలయాల్లోని అవినీతిని బయటపెట్టడంలో కీలకంగా మారాయి.ఈ కేసులో మరిన్ని కీలక నిజాలు బయటపడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అవినీతి నిర్మూలన దిశగా ఏసీబీ దర్యాప్తు మరింత కఠినంగా కొనసాగనుంది.

# టీటీడీలో అక్రమాలను వెలికితీస్తున్నాం

గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో పవిత్ర తిరుమల క్షేత్రంలో అనేక అక్రమాలు, మహాపాపాలు జరిగాయని రాష్ట్ర కార్మిక, పరిశ్రమల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భక్తులు ఎంతో పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలు ఇప్పుడు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.

గత ప్రభుత్వ హయాంలో కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి దర్శనానికి దేశ, విదేశాల నుంచి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, వారి సౌకర్యాల విషయంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా నిర్లక్ష్యం వహించిందని జనార్ధన్ రెడ్డి విమర్శించారు. అప్పటి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పాత్రపై కూడా ఇప్పుడు ప్రజలకు స్పష్టత వస్తోందని, అయితే ఆ వ్యవహారాలు న్యాయస్థానాల పరిధిలో ఉన్నందున ఎక్కువగా మాట్లాడటం లేదని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుమలలో ప్రక్షాళన మొదలుపెట్టామని, ప్రసాదాలకు వాడే నెయ్యితో సహా అన్ని పదార్థాలను కఠినంగా పరీక్షించాకే వినియోగిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా ఏకాదశి రోజున 'వైకుంఠం దర్శనం' ద్వారా 90 శాతానికి పైగా సామాన్య భక్తులకు దర్శన భాగ్యం కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని మంత్రి పేర్కొన్నారు. అసలు దేవుడిపై నమ్మకం లేని వ్యక్తికి టీటీడీ లాంటి పవిత్ర సంస్థ బాధ్యతలు అప్పగించడమే గత ప్రభుత్వపు పెద్ద తప్పిదమని ప్రజలు భావిస్తున్నారన్నారు.

**కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు**

గత ఆరు నెలలుగా కూటమి ప్రభుత్వ పనితీరుకు ప్రజల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోందని జనార్ధన్ రెడ్డి చెప్పారు. డీఎస్సీ, పోలీస్ కానిస్టేబుల్ నియామకాలు చేపట్టామని, సీఐఐ సదస్సుల ద్వారా రాష్ట్రానికి వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు విశ్వసనీయ గమ్యస్థానంగా మారిందన్నారు. కొత్త పోర్టులు, ఐదు విమానాశ్రయాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు.

**ప్రతిపక్షం తీరు మారాలి**

ప్రతిపక్ష నేతలు పెట్టుబడిదారులను భయపెట్టేలా మాట్లాడటం దురదృష్టకరమని, వారి బెదిరింపులకు ఎవరూ భయపడరని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలు వైసీపీని 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితం చేసినా ఆ పార్టీ నేతలకు ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. అసెంబ్లీకి రాకుండా జీతాలు తీసుకోవడం కాదని, ప్రజా సమస్యలపై చర్చించేందుకు సభకు హాజరుకావాలని హితవు పలికారు.

గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన ఆర్‌అండ్‌బీ శాఖను పునరుద్ధరించి, ఏడాదిలోనే రూ. 3000 కోట్ల విలువైన రహదారి పనులకు అనుమతులు ఇచ్చామని తెలిపారు. సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లను నిర్మించడమే లక్ష్యంగా పనులు వేగవంతం చేశామని, జూన్ చివరికల్లా పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆరావళి మైనింగ్‌పై వెనక్కి తగ్గిన కేంద్రం.. రాష్ట్రాలకు కీలక ఆదేశాలు

ఆరావళి పర్వత శ్రేణుల పరిరక్షణ దిశగా కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పర్వత శ్రేణిలో కొత్తగా ఎలాంటి మైనింగ్ లీజులు మంజూరు చేయవద్దని పూర్తిస్థాయిలో నిషేధం విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీ నుంచి గుజరాత్ వరకు విస్తరించి ఉన్న మొత్తం ఆరావళి ప్రాంతానికి ఈ ఆదేశాలు వర్తిస్తాయని కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (వీశీజుఖీ&జజ) స్పష్టం చేసింది.అక్రమ, అనియంత్రిత మైనింగ్‌కు అడ్డుకట్ట వేయడంతో పాటు ఈ పర్వతాలను ఒకే భౌగోళిక వ్యవస్థగా పరిరక్షించడమే తమ లక్ష్యమని కేంద్రం పేర్కొంది. ఈ నిషేధాన్ని మరింత పటిష్ఠంగా అమలు చేసేందుకు గాను ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్రీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ (×జఖీ=జు)కు కీలక బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుతం ఉన్న నిషేధిత ప్రాంతాలకు అదనంగా, మైనింగ్‌ను శాశ్వతంగా నిషేధించాల్సిన మరిన్ని ప్రాంతాలను శాస్త్రీయంగా గుర్తించాలని ఆదేశించింది. అలాగే మొత్తం ఆరావళి ప్రాంతానికి 'సుస్థిర మైనింగ్ యాజమాన్య ప్రణాళిక'ను రూపొందించాలని సూచించింది.

ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే అనుమతులతో నడుస్తున్న మైనింగ్ కార్యకలాపాలపై మరింత కఠిన నిబంధనలు అమలు చేయాలని, పర్యావరణ నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా చూడాలని కేంద్రం రాష్ట్రాలకు స్పష్టం చేసింది. భూగర్భ జలాలను పరిరక్షించడంలో ఆరావళి పర్వతాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, వాటి సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించింది.

## కేసీఆర్ వ్యాఖ్యలపై ఏపీ మంత్రి పార్థసారథి ఫైర్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ గురించి, ఏపీకి వస్తున్న పెట్టుబడుల గురించి కేసీఆర్ మాట్లాడిన తీరు అభ్యంతరకరమని మండిపడ్డారు. భాష, యాస, ప్రాసలపై పట్టు ఉందని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే కుదరదని అన్నారు. విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఏపీకి వస్తున్న పెట్టుబడులపై మీకు ఏవైనా అనుమానాలు ఉంటే... వాటిని పారదర్శకంగా మీకు చూపిస్తామని కేసీఆర్ కు పార్థసారథి సూచించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టిన వారు తెలంగాణలో కూడా పెట్టుబడులు పెట్టారని చెప్పారు.

రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలనేదే తమ ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని... ఈ విషయాన్ని ఆయన ఎన్నోసార్లు చెప్పారని గుర్తు చేశారు. ఐదేళ్ల వైసీపీ విధ్వంసం నుంచి అమరావతిని అభివృద్ధి చేస్తుంటే... మీరు ఇలా మాట్లాడటం తగదని అన్నారు.

## ఇండిగో సంక్షోభం తర్వాత కేంద్రం కీలక నిర్ణయం: మూడు కొత్త ఎయిర్‌లైన్స్‌కు గ్రీన్ సిగ్నల్

దేశీయ విమానయాన రంగంలో సంచలనం సృష్టించిన ఇండిగో సంక్షోభం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలకు ఉపక్రమించింది. విమానయాన మార్కెట్లో పోటీని పెంచి, రెండు ప్రధాన సంస్థల ఆధిపత్యానికి అడ్డుకట్ట వేసే దిశగా మరో మూడు కొత్త ఎయిర్‌లైన్స్ ప్రవేశానికి మార్గం సుగమం చేసింది. శంఖ్ ఎయిర్, అల్ హింద్ ఎయిర్, ఫ్లైఎక్స్‌ప్రెస్ అనే మూడు సంస్థలకు నిరభ్యంతర పత్రాలు (చీుజం) జారీ చేసినట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. ఈ నెల ఆరంభంలో కొత్త ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ (ఖీణుు) నిబంధనల కారణంగా ఇండిగో ఎయిర్‌లైన్స్ తీవ్రమైన సిబ్బంది కొరతను ఎదుర్కొంది. ఫలితంగా, కేవలం వారం రోజుల్లోనే 5,000కు పైగా విమాన సర్వీసులను రద్దు చేయాల్సి వచ్చింది. ఈ పరిణామం దేశవ్యాప్తంగా ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడమే కాకుండా, దేశీయ విమానయాన రంగంలో కేవలం ఒకటి, రెండు సంస్థలపై ఆధారపడటంలోని ప్రమాదాలను బహిర్గతం చేసింది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం కొత్త సంస్థలను ప్రోత్సహించేందుకు వేగంగా అడుగులు వేసింది.

**మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటన**

ఈ విషయాన్ని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తన 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతా ద్వారా వెల్లడించారు. "గత వారం రోజులుగా భారత గగనతలంలోకి అడుగుపెట్టాలని ఆశిస్తున్న శంఖ్ ఎయిర్, అల్ హింద్ ఎయిర్, ఫ్లైఎక్స్‌ప్రెస్ బృందాలతో సమావేశమవడం సంతోషంగా ఉంది. శంఖ్ ఎయిర్‌కు ఇప్పటికే ఎన్ఓసీ లభించగా, అల్ హింద్ ఎయిర్, ఫ్లైఎక్స్‌ప్రెస్‌లకు ఈ వారం ఎన్ఓసీలు మంజూరు చేశాం," అని ఆయన తెలిపారు.

ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన మార్కెట్లో మరిన్ని సంస్థలను ప్రోత్సహించడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. "ప్రధానమంత్రి మోదీ విధానాల మేరకు, ఉడాన్ వంటి పథకాల ద్వారా ఇప్పటికే స్టార్ ఎయిర్, ఇండియా వన్ ఎయిర్, ఫ్లై91 వంటి చిన్న సంస్థలు ప్రాంతీయ కనెక్టివిటీలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ రంగంలో వృద్ధికి ఇంకా ఎంతో అవకాశం ఉంది," అని రామ్మోహన్ నాయుడు వివరించారు.

**కొత్త సంస్థల వివరాలు**

**శంఖ్ ఎయిర్:** ఉత్తరప్రదేశ్ కేంద్రంగా కార్యకలాపాలు ప్రారంభించనుంది. లక్నో హబ్‌గా వారణాసి, గోరఖ్‌పూర్, అయోధ్య, ఇండోర్ వంటి నగరాలకు బోయింగ్ 737-800 విమానాలతో సేవలు అందించాలని యోచిస్తోంది. 2026 ప్రథమార్థంలో కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం ఉంది.

అల్ హింద్ ఎయిర్: కేరళకు చెందిన ప్రముఖ అల్హింద్ గ్రూప్ దీనిని ప్రారంభిస్తోంది. కొచ్చి కేంద్రంగా ఏటీఆర్ 72-600 విమానాలతో కేరళలోని నగరాల నుంచి బెంగళూరు, చెన్నై వంటి ప్రాంతాలకు సేవలు అందిస్తుంది.

**ఫ్లైఎక్స్‌ప్రెస్:** హైదరాబాద్ కేంద్రంగా పనిచేయనున్న ఈ సంస్థ, కొరియర్, కార్గో రంగం నుంచి ప్యాసింజర్ సర్వీసుల్లోకి అడుగుపెడుతోంది.

ప్రస్తుతం దేశీయ మార్కెట్లో ఇండిగో, ఎయిర్ ఇండియా గ్రూప్‌లకు కలిపి 90% పైగా వాటా ఉంది. ఒక్క ఇండిగోకే 65% వాటా ఉంది. కొత్త సంస్థల రాకతో ఈ గుత్తాధిపత్యం తగ్గి, ప్రయాణికులకు మరిన్ని ఎంపికలు అందుబాటులోకి వస్తాయని, టికెట్ ధరలు కూడా అదుపులోకి వస్తాయని నిపుణులు ఆశిస్తున్నారు. ఎన్ఓసీ పొందిన ఈ సంస్థలు, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (ణ+జూ) నుంచి తదుపరి అనుమతులు పొంది, త్వరలోనే తమ సేవలను ప్రారంభించనున్నాయి.

## ఆకాశమే హద్దు ఇస్రో 'బాహుబలి' ఘనవిజయం!

- మొదటి పేజి తరువాయి

ఉపగ్రహంగా రికార్డు సృష్టించింది.అమెరికాకు చెందిన 'ఏఎస్‌టీ స్పేస్‌మొబైల్' రూపొందించిన ఈ ఉపగ్రహం ప్రత్యేకత ఏంటంటే.. దీనివల్ల ఎలాంటి అదనపు పరికరాలు లేకుండానే సాధారణ స్మార్ట్‌ఫోన్లకు నేరుగా అంతరిక్షం నుంచి 4+/5+ బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందుతాయి. ఈ ప్రయోగంలో ఒక ఆసక్తికరమైన మలుపు చోటుచేసుకుంది. ముందుగా ఉదయం 8:54 గంటలకే రాకెట్ బయలుదేరాల్సి ఉంది. కానీ రాకెట్ వెళ్లే మార్గంలో అంతరిక్ష వ్యర్థాలు, లేదా ఇతర ఉపగ్రహాలు ఢీకొనే ప్రమాదం ఉందని ఇస్రో శాస్త్రవేత్తలు గుర్తించారు. దీంతో అప్రమత్తమైన ఇస్రో, కచ్చితమైన సమయ పాలనతో ప్రయోగాన్ని 90 సెకన్ల పాటు ఆలస్యం చేసి, 8:55 గంటల 30 సెకన్లకు ప్రయోగించింది. తద్వారా పెను ప్రమాదాన్ని నివారించి విజయాన్ని అందుకుంది.ప్రయోగం విజయవంతమైన తర్వాత ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ మాట్లాడుతూ.. "ఎల్వీఎం3 రాకెట్ తన అద్భుతమైన ట్రాక్ రికార్డును మరోసారి నిరూపించుకుంది. ప్రపంచంలోనే అత్యుత్తమ రాకెట్లలో ఇదొకటని నిరూపితమైంది" అని సంతోషం వ్యక్తం చేశారు. ఇది ఇస్రో చేపట్టిన మూడవ పూర్తి స్థాయి వాణిజ్య మిషన్ కావడం విశేషం.

## చలిలో పొలం పనుల్లో పరిటాల సునీత

నిరంతరం ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ కార్యలాపాలతో బిజీగా ఉండే టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత తమ పొలంలో వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. తమ స్వగ్రామం వెంకటాపురంలో ఉన్న వ్యవసాయ క్షేత్రాన్ని ఆమె సందర్శించారు. ఉదయం చలిలో పొలంలోకి వెళ్లిన ఆమె... అప్పటికే అక్కడ పనుల్లో నిమగ్నమైన కూలీలతో మమేకమయ్యారు. అక్కడ సాగు చేస్తున్న వివిధ పంటలను పరిశీలించారు. పొలంలో ఉన్న మిరపకాయలను కోశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వ్యవసాయంలో ఉండే సంతృప్తి మరెక్కడా ఉండదని చెప్పారు. రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మరోవైపు, పరిటాల సునీత వ్యవసాయ క్షేత్రంలో ఉన్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## ప్రతిసారి రేట్లు పెంచడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయి

- మొదటి పేజి తరువాయి

ఉన్నతాధికారులు, సినీ ప్రముఖులతో ఏపీ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సినిమా విడుదల అయ్యేటప్పుడు అప్పటికప్పుడు టికెట్ ధరలు పెంచుకోకుండా, ఒక సమగ్ర విధానాన్ని అమలు చేస్తామని తెలిపారు. ఇటు సినీ పరిశ్రమకు, అటు ప్రేక్షకులకు న్యాయం జరిగేలా టికెట్ రేట్లు ఉండేలా చర్చలు జరుపుతున్నామని వెల్లడించారు. సినిమా విడుదలైన ప్రతిసారి రేట్లు పెంచడం వల్ల చాలా ఇబ్బందులు వస్తున్నాయని దుర్గేశ్ తెలిపారు. ప్రతిసారి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, టికెట్ రేట్ల పెంపుకు సంబంధించి ఒకే జీవో ఉండేలా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆర్టిస్టుల రెమ్యునరేషన్ పై కూడా చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

## వైఎస్ జగన్‌కు అస్వస్థత.. పులివెందుల కార్యక్రమాల రద్దు

ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. ఆయన జ్వరంతో బాధపడుతున్నట్లు సమాచారం. ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వైద్యులు ఆయనకు పూర్తి విశ్రాంతి అవసరమని సూచించారు. ఈ నేపథ్యంలో ఇవాళ జరగాల్సిన పులివెందుల పర్యటనకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను ఆయన రద్దు చేసుకున్నారు.ఈ విషయాన్ని వైసీపీ అధికారికంగా వెల్లడించింది. పార్టీ 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతా ద్వారా జగన్ ఆరోగ్య పరిస్థితిపై సమాచారం అందించింది. పులివెందుల పర్యటనలో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాలను ఆయన ఆరోగ్యం పూర్తిగా కోలుకున్న తర్వాత తిరిగి నిర్వహిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. వైఎస్ జగన్ త్వరగా కోలుకుని ప్రజా కార్యక్రమాల్లో పాల్గొనాలని పార్టీ శ్రేణులు, అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

## అరుణాచల్ చైనా 'కోర్ ఇంట్రెస్ట్'లో భాగమే

- మొదటి పేజి తరువాయి

పెంటగాన్ అభిప్రాయపడింది. తైవాన్, సెంకాకు ద్వీపాలతో పాటు అరుణాచల్ ప్రదేశ్ కూడా బీజింగ్ యొక్క విస్తృత జాతీయ భద్రతా ప్రణాళికల్లో భాగమని తెలిపింది.

ఈ భూభాగాలు చైనా జాతీయ పునరుజ్జీవనానికి కీలకమని డ్రాగన్ భావిస్తున్నట్లు నివేదిక పేర్కొంది. చైనా కమ్యూనిస్టు పాలనను వ్యతిరేకించిన హాంగ్‌కాంగ్, టిబెట్, తైవాన్ రాజకీయ నాయకులను వేర్పాటువాదులుగా ముద్ర వేసినట్లు కూడా నివేదిక తెలిపింది. వాస్తవాధీన రేఖ వెంబడి ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ భారత్, చైనా మధ్య కుదిరిన గస్తీ ఒప్పందం గురించి పెంటగాన్ తన నివేదికలో ప్రస్తావించింది. భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలను కొనసాగించడానికి చైనా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పెంటగాన్ నివేదిక పేర్కొంది. అమెరికా, భారత్ మధ్య సంబంధాలు మరింత బలపడకుండా ఉండేలా చైనా జాగ్రత్త పడుతోందని వివరించింది. జాతీయ పునరుజ్జీవనానికి బీజింగ్ మూడు ప్రధాన ప్రయోజనాలను లక్ష్యంగా పెట్టుకుందని, అందులో చైనా కమ్యూనిస్టు పార్టీపై నియంత్రణ, దేశ ఆర్థికాభివృద్ధి, సార్వభౌమాధికారం, ప్రాదేశిక వాదనలు కొనసాగించడం వంటివి ఉన్నాయని పేర్కొంది.

## మాట నిలబెట్టుకున్న పవన్ కల్యాణ్..

- మొదటి పేజి తరువాయి

అంతేకాదు తన జీతం నుంచి ప్రతి నెలా రూ.5 వేల సాయం చేస్తానని హామీ ఇచ్చారు. "నాలుగు రోజులుగా రావాలనుకున్నాను కానీ అధికారిక పనుల వల్ల వీలుకాలేదు. మాత్రం మీకిచ్చిన మాట నిలబెట్టుకోవడానికి అన్ని పనులు వాయిదా వేసుకుని వచ్చాను" అంటూ పవన్ భావోద్వేగంగా మాట్లాడారు.2022 నవంబర్‌లో పవన్ కల్యాణ్ ఇప్పటం గ్రామాన్ని సందర్శించిన సంగతి తెలిసిందే. జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ కోసం భూములు ఇచ్చిన గ్రామస్తుల ఇళ్లు అప్పటి వైసీపీ ప్రభుత్వ హయాంలో రోడ్డు విస్తరణ పేరుతో కూల్చివేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ సమయంలో నాగేశ్వరమ్మ పవన్ కల్యాణ్‌ను కలిసి, ఎన్నికల్లో గెలిచిన తర్వాత తన ఇంటికి రావాలని కోరగా ఆయన మాటిచ్చారు.2024 ఎన్నికల్లో టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి అధికారంలోకి రావడంతో పవన్ కల్యాణ్ తన మాటను నిలబెట్టుకుంటూ ఇప్పటం గ్రామానికి వచ్చారు. ఇది ఆయన రాజకీయ జీవితానికి మాత్రమే కాదు, వ్యక్తిగత విలువలకు కూడా నిదర్శనంగా నిలిచిందని గ్రామస్తులు అంటున్నారు.

# జనవరి 2 నుండి 4 వ విడత రీ సర్వే ప్రారంభం

**కాట్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 24:** తహసీల్దార్ రవి కిరణ్ జనవరి రెండో తారీకు నుండి చెయ్యేరు చిర్రయానం మరియు పల్లంకురు గ్రామాల్లో 4వ విడత రీ సర్వే కార్యక్రమం ప్రారంభం కాబోవుచున్నదని తహసీల్దార్ రవి కిరణ్ తెలిపారు. చెయ్యేరు గ్రామంలో తహసిల్దార్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది సదరు గ్రామ సభకు గ్రామ సర్పంచ్ చెల్లి సురేష్, ఎంపీటీసీ జి మహా లక్ష్మి మరియు గ్రామ పెద్దలు, రీసర్వే డిప్యూటీ తాసిల్దార్ మండల సర్వేయర్ మరియు గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయర్లు హాజరుకాబడి ఉన్నారు.




# పెన్ పవర్
## ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు


# మన మిత్ర (వాట్సాప్ గవర్నెన్స్)తో ప్రజలకు సులభతరంగా పౌర సేవలు




ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై. మేఘా స్వరూప్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 24**

సుపరిపాలన (గుడ్ గవర్నెన్స్) కార్యక్రమాల అమలులో అధికారులు బాధ్యతతో, క్షేత్ర స్థాయిలో ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరేలా పనిచేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ / జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ ఆదేశాలు జారీ చేశారు. పీజీఆర్ఎస్ లో అందుతున్న అర్జీలను నిరీ?త గడువులో నాణ్యతతో పరిష్కరించాలని, భూ, రెవెన్యూ, హౌసింగ్, స్వామిత్వ తదితర అంశాల్లో పెండింగ్ లేకుండా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్లిష్ట సమస్యలలో సంయుక్తంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి సహేతుకమైన పరిష్కార మార్గాలు చూపాలని డి ఆర్వో టి సీతారామ మూర్తి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని దృశ్య మాధ్యమ సమావేశ మందిరం నుంచి గుడ్ గవర్నెన్స్, పీజీఆర్ఎస్, రెవెన్యూ, స్వామిత్వ, యూరియా సరఫరా, హౌసింగ్ తదితర అంశాలపై వీడియో కానారేన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పౌర సహాయక సేవ మన మిత్ర (వాట్సాప్ గవర్నెన్స్) ద్వారా ప్రజల చేతిలో ప్రభుత్వం ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజల సౌకర్యమే ప్రభుత్వ ప్రాధాన్యమని, అర్జీదారులకు సరైన సమయంలో స్పష్టమైన, నాణ్యతతో సమాధానం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. భూ విస్తరణలు, సర్వేలు, హౌస్ సైట్ అసెస్‌మెంట్, భూ వివాదాలు, ల్యాండ్ గ్రాబింగ్ వంటి అంశాల్లో సమస్యల పరిష్కారానికి అధికారులు కీలకంగా వ్యవహరించాలని సూచించారు. మన మిత్ర యాప్ / వాట్సాప్ నంబర్ 955230009 ద్వారా ప్రజలు ప్రభుత్వ సేవలను సులభంగా పొందవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో కెఆర్ఆర్‌సి -- ఎస్‌డీసీ కె. భాస్కర్ రెడ్డి, ఆర్డీవో ఆర్. కృష? నాయక్, జిల్లా అధికారులు ఎల్. అప్పల కొండ, ఎస్. మాధవరావు, ఎస్‌బీవీ రెడ్డి, పి. వీణాదేవి, కె.ఎన్. జ్యోతి, వై.ఎస్.ఎన్. మూర్తి, బి. గణేష్ కుమార్, డి. ఫణి భూషణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ, పల్లెల్లో క్రిస్మస్ శోభ

## చర్చిలకు విద్యుత్ అలంకరణ.. గృహాల్లో పండుగ సందడి

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 24** :క్రైస్తవుల అత్యంత ప్రధాన పండుగ అయిన క్రిస్మస్‌ను పురస్కరించుకుని పట్టణంతో పాటు పల్లెల్లో పండుగ శోభ ఉట్టిపడుతోంది. తాడేపల్లిగూడెం పట్టణంలోని అన్ని చర్చిలను ఆకర్షణీయమైన విద్యుత్ దీపాల అలంకరణతో సుందరంగా ముస్తాబు చేశారు. రంగురంగుల లైటింగ్‌లతో చర్చిలు వెలిగిపోతూ భక్తులను ఆకట్టుకుంటున్నాయి. క్రిస్మస్ వేడుకలలో భాగంగా శాంతక్లాజ్ (క్రిస్మస్ తాత) ప్రతిమలను ప్రత్యేకంగా అలంకరించి పండుగ సందడిని పెంచారు. పట్టణాలతో పాటు గ్రామాల్లోనూ క్రైస్తవ కుటుంబాలు తమ ఇళ్లను లైటింగ్‌లు, క్రిస్మస్ తాత బొమ్మలతో అలంకరించుకుని పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు.

క్రైస్తవుల పండుగల్లో క్రిస్మస్ అత్యంత ముఖ్యమైనదిగా భావించే ఈ పర్వదినాన్ని



కుటుంబ సమేతంగా ప్రార్థనలు, శుభాకాంక్షలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. పల్లె, పట్టణమంతా క్రిస్మస్ సందడితో కళకళలాడుతోంది.

# రూ.6 కోట్లతో గుడివాడ బస్ స్టాండ్ ప్రయాణ ప్రాంగణం నూతన భవన శంకుస్థాపన



ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు

**ఏలూరు డిసెంబర్ 24 పెన్ పవర్:** 6 కోట్ల వ్యయంతో గుడివాడ ఆర్టిసి బస్సు స్టాండ్ ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు జనసేన ఏలూరు నియోజక వర్గం ఇంచార్జి రెడ్డీ అప్పల నాయుడు వెల్లడించారు. ఎన్నో ఏళ్ల గుడివాడ నియోజకవర్గ కల రూ.6 కోట్ల వ్యయంతో చేపట్టిన గుడివాడ బస్ ప్రయాణ ప్రాంగణం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు, గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము, గుడివాడ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ సమస్యకు నేడు శాశ్వత పరిష్కారానికి బాటలు పడ్డాయన్నారు. రూ.6 కోట్ల అంచనాలతో గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం వ్యక్తిగతంగా ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. బస్టాండ్ అంటే గుడివాడ ప్రజలకు భావోద్వేగంతో కూడుకున్న అంశమని, కొద్దిపాటి వర్షం పడితేనే ప్రయాణికులు ఇబ్బందులు పడే పరిస్థితికి ముగింపు పలకడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత ఎమ్మెల్యే కొడాలి నాని కేవలం బూతులు తిట్టడానికే పరిమితం అయ్యారు తప్ప గుడివాడలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ సహకారంతో గుడివాడలో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సైతం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పరిష్కరిస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలో కూటమి పాలనలో తొలి బస్టాండ్ నిర్మాణం గుడివాడలోనే ప్రారంభం కావడం గర్వకారణమని పేర్కొన్నారు. గుడివాడ బస్టాండ్ ను రాబోయే 50 ఏళ్లకు కూడా ఉపయోగపడేలా మోడల్ బస్టాండ్ గా అభివృద్ధి చేయాలని చైర్మన్ కొనకల్లు నారాయణరావు విజ్ఞప్తి చేశారు. అవసరమైతే అదనపు నిధులు వెచ్చించైనా సరే ప్రయాణికుల సౌకర్యమే కేంద్రంగా ఈ బస్టాండ్ ను అభివృద్ధి చేస్తామని చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈడీ రత్నం గారు, ఆర్టిసి రీజినల్ మేనేజర్. స్థానిక టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, జనసేన నాయకులు శ్రీకాంత్ పుష్పలత, సునీల్ , ఈడి మోహన్ ,ఎన్డీఏ కూటమి నాయకులు, ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అడ్డతీగల అడివిలో దొంగలుపడ్డారు

**(పెన్ పవర్- అల్లూరు జిల్లా ప్రతినిధి)** దేవుని గుడి ముందు ధ్వజస్తంభం ఏర్పాటు కోసం ఉపయోగించే విలువైన సోమితి కర్ర తరలింపులో భారీగా ముడుపులు చేతులు మారుతున్నాయి. ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన ఆదాయం కాస్త అధికారుల ఖాతాలకు మల్లుతున్నాయి. పిల్లి పాలు తాగుతూ తనను ఎవరూ పట్టించుకోవడంలేదని భావిస్తుంది అలా ఉంది అడ్డతీగల అటవీ రేంజ్ దుస్థితి. కలప అక్రమ రవాణాలో ఈ అడ్డతీగల అటవీ రేంజ్ పరిధిలో విలువైన కలపే ఉంటుంది. రక్షిత అటవీ ప్రాంతాల్లో టేకు కలప నుండి మారుజాతి కలప వరకు ఈ అడ్డతీగల అటవీ ప్రాంతం నుండి మైదాన ప్రాంతాలకు గంగవరం గోకవరం మీదుగా అలాగే ఏలేశ్వరం మీదుగా మైదాన ప్రాంతాలకు ప్రతిరోజు పిచ్చలవిడిగా తరలిపోతుంది. ఇటీవల ధ్వజస్తంభం కర్ర (సోమిత కర్ర) తరలింపులో భారీ స్థాయిలో ముడుపులు చేతులు మారినట్లు సమాచారం. ఈనెల 15వ తేదీన అడ్డతీగల మండలం నిమ్మలపాలెం అటవీ ప్రాంతంలోని సిఏ ఏరియా నుండి ఎటువంటి అనుమతులు లేకుండా పాత చలానాతో రాజానగరం తరలించేందుకు ప్రయత్నిస్తుండగా గంగవరం మండలం నెల్లిపూడి వద్ద పోక్స్ పేట అటవీ శాఖ సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. రెండు రోజుల నాటకీయ పరిణామాల అనంతరం వాహనంతో సహా ధ్వజస్తంభం కర్రను సూది కొండ అటవీశాఖ కార్యాలయానికి తరలించారు. ఈ కర్రతో పాటు మరో మూడు కర్రలు కూడా అదే రోజు వేర్వేరు ప్రాంతాలకు తరలించినట్లు సమాచారం .ఈ విషయం అటవీ శాఖ ఉన్నతాధికారులకు సమాచారం అందడంతో అడ్డతీగల సబ్ డి ఎఫ్ ఓ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అటవీ శాఖ సిబ్బంది సమగ్ర దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది. పోలవరం ప్రాజెక్టు ముంపు అటవీ ప్రాంతానికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం కేటాయించిన నిమ్మలపాలెం సిఏ ఏరియాలో ఇటీవల నాలుగు ధ్వజస్తంభం కర్రలు తరలించినట్లు విచారణలో తేలినట్లు సమాచారం. దేవాలయాల వద్ద ధ్వజస్తంభాలు ఏర్పాటు చేసేందుకు అటవీ ప్రాంతం నుండి సోమిత కర్ర లేదా టేకుదుంగలను ప్రభుత్వం నిర్దేశించిన చలానా చెల్లించి తరలిస్తారు కానీ ఇటీవల తరలించిన దుంగలకు ఎటువంటి చలానా చెల్లించకుండా



- విలువైన కలప అక్రమ రవాణా
- అటవీ శాఖ అధికారి హస్తం
- పేరుకు దేవుని గుడికి ప్రభుత్వ సొమ్ము అధికారి ఖాతా కు
- సమగ్ర దర్యాప్తు చేపట్టిన అటవీశాఖ

అటవీశాఖ అధికారులతో అనధికారిక ఒప్పందాల తో తరలించేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఇందులో భాగంగా రాజనగరం తరలిస్తున్న వాహనాన్ని నెల్లిపూడి వద్ద అటవీ శాఖ సిబ్బంది స్వాధీనం చేసుకోగా ఆ వాహనాన్ని వదిలివేయాలని గంగవరం ఫారెస్ట్ చెక్ పోస్ట్ సిబ్బంది పైన నెల్లిపూడి లో ఆడ్డగించిన అటవీ శాఖ సిబ్బందిపై ఉన్నతాధికారులు తీవ్ర ఒత్తిడిలు చేసినట్లు పలు గిరిజన సంఘాలు బహిరంగంగానే విమర్శిస్తున్నాయి. ఒక సంఘం జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఆ సంఘం ప్రతినిధులను అటవీ శాఖ సిబ్బంది కలిసి ఫిర్యాదు వెనుకకు తీసుకోవాలని కోరినట్లు సమాచారం. సబ్ డి ఎఫ్ ఓ ఆధ్వర్యంలో చేపట్టిన దర్యాప్తు ఏ మేరకు ఫలిస్తుందో వేచి చూడవలసిన పరిస్థితి నేడు అడ్డతీగల అటవీ ప్రాంతంలో నెలకొని ఉంది. ఈ విషయమై అడ్డతీగల సబ్ డి ఎఫ్ ఓ సుబ్బారెడ్డి ని వివరణ కోరగా సోమిత కర్ర స్వాధీనం చేసుకోవడం జరిగిందని దీనిపై విచారణ చేయడం జరిగిందని క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తి అయిందని ఆయన తెలిపారు. పూర్తి వివరాలతో ఉన్నతాధికారులకు నివేదిక పంపుతున్నట్లు ఆయన వెల్లడించారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**రూరల్ మండల బిజెపి కార్యకర్తల సమావేశంలో ఎంపీ పురందేశ్వరి**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ డిసెంబరు 24:** ప్రజాసమస్యలు పరిష్కరించడం వల్ల పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర పూర్వ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పిలుపు నిచ్చారు. రాజమహేంద్రవరం రూరల్ 3వ మండల నాయకులు, కార్యకర్తలు బూత్ కమిటీలు, శక్తి కేంద్రాలతో ధవళేశ్వరం కాటన్ మ్యూజియంలో బుధవారం ఏర్పాటుచేసిన ముఖాముఖి సమావేశంలో ఆమె పాల్గొన్నారు. డెల్టా రూపశిల్పి సర్ ఆర్థర్ కాటన్ విగ్రహానికి ఎంపి పురందేశ్వరి పూలమాలవేసి భక్త్యంజలి ఘటించారు. ,పేరుపేరునా కార్యకర్తల వివరాలు, సాధక బాధకాలు అడిగి తెలుసుకున్నారు. పలు విషయాలు చర్చించారు. పంచాయితీ స్థాయిలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీ పురందేశ్వరి సూచించారు. ప్రజలతో మమేకమై పనిచేయాలన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, మండల అధ్యక్షుడు షేక్ సాజిద్, మండల ప్రధాన కార్యదర్శి కుబేర రావు, అసెంబ్లీ నాయకులు యానాపు ఏసు, ఆకుల శ్రీధర్, సీనియర్ నాయకులు ఒంటెద్దు స్వామి, పన్నాల వెంకట సంతోషి, తనుబుద్ధి సూర్యభాస్కర్, గుర్రాల వెంకట్రావు, కొండలరావు, యువమోర్చ నాయకుడు




ధనుంజయ్, ఓబిసి నాయకులు జి. సూరిబాబు, నాగేశ్వరరావు, రామలక్ష్మి, జగన్నాథం, జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు తగరం సురేష్, రాజు, పౌరోజు ఏసు, షేక్ సత్తార్, ఆనంద సాగర్, శ్రీనివాసు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ద్వార దర్శనానికి అందరికి ఆహ్వానం

**-శ్రీరామగిరి దేవస్థానంచైర్మన్,పెందుర్తి సుదర్శన్,**

**వి.ఆర్.పురం పెన్.పవర్.డిసెంబర్.24** మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో కొండపైన వెలసియున్న రెండవభద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సుందరసీతారామ చంద్రస్వామి దేవాలయంవద్ద నెలలోనిర్వహించనున్న ముక్కోటిఏకాదశి వేడుకల ప్రచారానికి సంబంధించిన ప్లెక్సీను బుధవారంఉత్సవ కమిటీ సభ్యులు రెవిన్యూఅధికారులు, ఏ.ఎస్.డి.ఎస్. సంస్థ డైరెక్టర్,గాందీబాబు దేవస్థానం కమిటీ సభ్యుల ఆద్వర్యంలోమండలఎం.ఆర్.ఓ.కార్యాలయం ప్రాగణం లోఘనంగా ఆవిష్కరించడంజరిగింది. ఈసందర్భంగా శ్రీరామగిరిదేవస్థానంచైర్మన్,పెందుర్తి సుదర్శన్,మాట్లా డుతూ ప్రతిసంవత్సరం శ్రీరామగిరి ఆలయం వద్ద ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని,ఈవేడుకలను తిలకించేందుకు ఒరిస్సా, మధ్యప్రదేశ్,రాష్ట్రాలనుండి వేలాదిమంది భక్తులు తరలివ స్తారని,వచ్చిపోయే భక్తులకు అసౌకర్యం కలగకుండాఅన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని,తెలిపారు. భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని వైకుంఠ ద్వార దర్శనం ద్వారా స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్,మాజీ జడ్పీ.టి.సి ముత్యాల రామారావు,బి.జె.పి,పార్టీ అధ్యక్షులు ముత్యాలరాంబాబు,జనసేన పార్టీఅధ్య క్షులుములకాల సాయికృష్ణ, తెలుగుదేశం పార్టీ మాజీ అధ్య క్షులు ఆచంట శ్రీనివాస రావు,బీరక సూర్యప్రకాష్ రావు,సొసైటీ మాజీ చైర్మన్, ముత్యాల చంద్రశేఖర్,వీర్ల శ్రీనివాసరావు,నాళ్లరపు సత్యనారాయణ,పంకు సత్తి బాబు,కమ్మచిచ్చు సత్యనా రాయణ,లక్ష్మణ్,రావు, పోడియం శ్రీరామూర్తి,బాగుల అంజన్,రావు,దేవస్థానం ఆలయ అధికారి సాయిబా బు,కమిటీ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.




# గొల్లపాలెంలో విజయ్ హైదరాబాద్ దమ్ బిర్యానీ

- గ్రామస్థాయిలోనే నగర స్థాయి రుచులు
- ప్రత్యేక ఐటములతో వినియోగదారుల ఆదరణ

**కాజులూరు, పెన్ పవర్, డిసెంబర్ 24** :కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో విజయ్ హైదరాబాద్ దమ్ బిర్యానీ పాయింట్ ప్రారంభమై, రుచికరమైన వంటకాలతో ఆహార ప్రియుల మన్ననలు పొందుతోంది. ఒకప్పుడు గొల్లపాలెంలో నాణ్యమైన, విభిన్నమైన ఫుడ్ ఐటమ్స్ అందుబాటులో లేకపోయినా, ప్రస్తుతం విజయ్ హైదరాబాద్ దమ్ బిర్యానీ ద్వారా నగర స్థాయి రుచులు గ్రామంలోనే లభిస్తున్నాయని ప్రొప్రైటర్ జక్కన సత్యనారాయణ తెలిపారు. ఈ బిర్యానీ పాయింట్‌లో బుధ, ఆదివారాల్లో ప్రత్యేకంగా మటన్ దమ్ బిర్యానీ విత్ మటన్ దాల్చా అందుబాటులో ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజూ చాపల పులుసు, రొయ్యల బిర్యానీ, రాజుల బిర్యానీ, మిక్స్ బిర్యానీ, మిక్స్ ఫ్రైడ్ రైస్, కముజు పిట్ట ఫ్రై, అపోలో ఫిష్, పీతల ఫ్రై వంటి ప్రత్యేక ఐటములు వినియోగదారులకు అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. రుచితో పాటు నాణ్యత, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తూ వంటకాలను తయారు చేస్తున్నామని, తక్కువ ధరలకే ఉత్తమమైన ఆహారం అందించడమే తమ లక్ష్యమని జక్కన సత్యనారాయణ (సత్తిబాబు) పేర్కొన్నారు. గొల్లపాలెంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి ఈ ఫుడ్ పాయింట్‌ను ఆదరిస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలోనే విస్తృతమైన మెనూ, అసలైన హైదరాబాద్ రుచులతో విజయ్ హైదరాబాద్ దమ్ బిర్యానీ పాయింట్ ప్రత్యేక గుర్తింపును సంపాదించు కుంటోంది.

# పూత దశలో జీడి మామిడి తోటల రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

★ రంపచోడవరం ప్రాజెక్ట్ హార్టికల్చర్ అధికారి ఎ. దేవదానం

**గంగవరం, పెన్ పవర్ డిసెంబర్ 24 :** ఏజెన్సీ ప్రాంతంలో జీడి మామిడి తోటలు ప్రస్తుతం పూత దశలో ఉన్నందున రైతులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని రంపచోడవరం ప్రాజెక్ట్ హార్టికల్చర్ అధికారి ఎ. దేవదానం తెలిపారు. పూత నిలబడి అధిక కాపు వచ్చేలా రైతులకు ఎక్కడికక్కడ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. బుధవారం గంగవరం మండలం మర్రిపాలెం, పిండికొండ వీధి గ్రామాల్లో జీడి మామిడి తోటల రైతులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ ఆదేశాల మేరకు ప్రతి మండలంలో రైతులకు పూత దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. జీడి మామిడి తోటల నుంచి అధిక దిగుబడి పొందాలంటే పూత దశలో సరైన సంరక్షణ ఎంతో కీలకమని తెలిపారు. ఈ దశలో తీసుకునే జాగ్రత్తల వల్ల పూత నిలిచి మంచి కాపు వస్తుందని చెప్పారు. తోటల నిర్వహణలో రైతులు ఎదుర్కొనే



సమస్యలను హార్టికల్చర్ శాఖ ద ృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పల్లాల క ృషా?రెడ్డి, సబ్ అసిస్టెంట్ శోభన్ బాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ మృతి




**జీలుగుమిల్లి, పెన్ పవర్, డిసెంబర్24:** జీలుగుమిల్లికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నేలటూరి సత్యనారాయణ (60) మంగళవారం రాత్రి అనారోగ్యంతో మ ృతి చెందారు. గత 25 ఏళ్లుగా వివిధ టీవీ ఛానళ్లు, పలు దిన పత్రికలలో పని చేశారు. జర్నలిస్టుగా ఎన్నో ప్రజా సమస్యలు వెలికి తీసి పరిష్కారానికి క ృషి చేసిన ఘనత సత్యనారాయణకు ఉంది. గత మూడేళ్లగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ అనారోగ్యం పాలయ్యారు. మంగళవారం ఆయన ఆరోగ్యం మరింత క్షీణించి విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. మ ృతుడు సత్యనారాయణకు వివాహితులైన కుమారుడు రాము, కుమార్తె శిరీష, భార్య లక్ష్మీకాంతం ఉన్నారు. స్థానికంగా ప్రజలు, ప్రజాప్రతినిధులు, మీడియా మిత్రులు సత్యనారాయణ అకాల మరణం చెందటం మీడియాకు తీరని లోటని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మ ృతుడు సత్యనారాయణ భౌతిక కాయనికి పలువురు జర్నలిస్టులు నివాళులర్పించారు.

# మత్స్య సంవర్ధన శిక్షణా కేంద్రంలో శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

★ జిల్లా మత్స్య శాఖ అధికారి బి. రాజ్ కుమార్

**ఏలూరు డిసెంబర్ 24 పెన్ పవర్:** ఉంగుటూరు మండలం బాదంపూడి దేశీయ జల మత్స్య సంవర్ధన శిక్షణా కేంద్రంలో శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిసున్నట్లు జిల్లా మత్స్య శాఖ అధికారి బి. రాజ్ కుమార్ తెలిపారు. శిక్షణ పొందుటకు ఈనెల 30 వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలోని వారికీ, మత్స్యకారులు, యువకులు, జాలరులు సహకార సంఘాల సభ్యులు, చేపల పెంపకం నందు ఆసక్తి కలిగిన ఇతరులు, షెడ్యూల్డ్ కులములు మరియు షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు ఈ శిక్షణ పొందుటకు అర్హులన్నారు. ఉపకార వేతనములు లేకుండా 20 సీట్లు ఉన్నయని, దరఖాస్తుదారులకు ఈ నెల 31వ తేదీ ఉదయం 11 గంటలకు బాదంపూడిలోని మత్స్య శాఖ సహాయ సంచాలకులు వారి కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరపబడునని, ఎంపికైన వారి పేర్లు అదేరోజు సాయంత్రం 4 గంటల తరువాత కార్యాలయం నోటీసు బోర్డులో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. శిక్షణా కాలం 1.1. 2026. నుండి 31.3.2026వ తేదీ వరకు మూడు నెలలపాటు ఉంటుందన్నారు. శిక్షణా కాలంలో మత్స్య క్షేత్రములు మరియు రిజర్వాయిర్లలో చేపల పెంపకం గురించి బోధనా, మరియు ప్రాక్టికల్స్ తో కూడిన కోర్స్ బోధించడం జరుగుందని, శిక్షణానంతరం పరీక్షలు నిర్వహించి, ఉతీరు?లైన విద్యార్థులకు సర్టిఫికెట్లు జారీ చేస్తారన్నారు. 5వ తరగతి ఆపైనచదువుకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, వయస్సు 18 నుండి 30 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. సహాయ పరిశీలకులు, మత్స్య శాఖ హొదాకు తగ్గకుండా మత్స్య శాఖ అధికార్ల నుండి పొందిన అనుభవం సర్టిఫికెట్లు దరఖాస్తుతో జతపరిచి పంపాలన్నారు. పూర్తి బయో డేటా వివరాలతో దరఖాస్తును ఈ నెల 30వ తేదీ లోగా సహాయ సంచాలకులు, మత్స్య శాఖ, బాదంపూడి, ఉంగుటూరు మండలం వారికి పంపాలన్నారు. ఇంటర్వ్యూ హాజరు అయ్యే వారు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరు కావాలని ఆయన తెలియజేసారు. ఇతర వివరాలకు మత్స్య సహాయ సంచలకులు, బాదంపూడి (సెల్ నెంబర్ 9573337484) లేదా మత్స్య అభివ ృద్ధి అధికారి, బాదంపూడి-1 (సెల్ నెంబర్ 7286993033), బాదంపూడి-2 (సెల్ నెంబర్ 9492337469) వారిని సంప్రతించాలని జిల్లా మత్స్య శాఖాధికారి రాజ్ కుమార్ తెలియజేసారు.

# తాడేపల్లిగూడెంలో సబ్ డివిజనల్ నేర సమీక్ష

మహిళలు, మైనర్ల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం - జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి




**భీమవరం / తాడేపల్లిగూడెం పెన్ పవర్ డిసెంబర్ 24:** పశ్చిమగోదావరి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, బుధవారం తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో సబ్ డివిజనల్ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సమావేశంలో సబ్ డివిజన్ వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు పురోగతి, ఛార్జ్ షీట్లు, భవిష్యత్ కార్యాచరణపై సమగ్రంగా సమీక్షించారు. నేరాల నివారణలో ఏమాత్రం అలసత్వం వహించకూడదని అధికారులకు జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

మహిళలు, మైనర్లు, బాలికల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని, వారిపై జరిగే నేరాల విషయంలో కఠినంగా వ్యవహరించి నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా పక్కా ఆధారాలతో దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక ద ృష్టి సారించాలని, గంజాయి తదితర డ్రగ్స్ సరఫరా, వినియోగంపై ఉక్కుపాదం మోపాలని, యువత వీటి బారిన పడకుండా నిరంతర నిఘా, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

నేర పరిశోధనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం అత్యంత అవసరమని పేర్కొంటూ, ముఖ్య ప్రాంతాల్లో సీసీ కెమెరాల సంఖ్య పెంచాలని, వాటి పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. క్లిష్ట కేసుల ఛేదనలో ఆధునిక నేర పరిశోధన పద్ధతులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.

సైబర్ నేరాలు, సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారాలపై స్పందిస్తూ, అటువంటి చర్యలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజల్లో విస్త ృత అవగాహన కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువ కావాలని, 'ఫ్రెండ్లీ పోలీసింగ్' విధానాన్ని అమలు చేస్తూ పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునికి సత్వర న్యాయం అందేలా బాధ్యతాయుతంగా, పారదర్శకంగా పని చేయాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు, తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ డీఎస్పీ డి. విశ్వనాథ్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ కె.వి.వి.ఎన్. సత్యనారాయణ, డీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్ దేశంశెట్టి వెంకటేశ్వరరావు, సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్సైలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**ఏలూరు, డిసెంబర్ 24 పెన్ పవర్:** ఏలూరు శాంతి నగర్ లోని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ జరిగింది. వివిధ ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతూ, వైద్యం కోసం ఆర్థిక సాయం కోరుతూ ఎంపీ కార్యాలయానికి వచ్చిన 66 మంది లబ్ధిదారులకు 45 లక్షలు విలువైన సి.ఏం.ఆర్.ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందరరేగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ.. ఆర్థిక పరిస్థితి సహకరించక, వైద్యం చేయించుకునే స్తోమతు లేక ఇబ్బందులు పడుతున్న తమను సి.ఏం.ఆర్.ఎఫ్ ద్వారా ఆదుకున్న ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ కు జీవితాంతం రుణపడి ఉంటామని చెప్పారు. ఈ సందరరేగాఎంపీ పుట్టా మహేష్ కుమార్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులకు క ృతజ్ఞతలు తెలిపారు. ఈ




కార్యక్రమంలో ఎంపీ కార్యాలయ సిబ్బంది, పోలవరం నియోజకవర్గానికి చెందిన టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# జాతీయ వినియోగదారుల దినోత్సవ పోటీల విజేతలకు బహుమతులు ప్రధానోత్సవం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్,24:** జాతీయ వినియోగదారుల దినోత్సవం సందరరేగా విద్యార్థుల్లో వినియోగ దారుల హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ తెలిపారు. జాతీయ వినియోగ దారుల దినోత్సవం 2025 ను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ ప్రవేటు పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన వక్త ృత్వ పోటీలలో (తెలుగు ఇంగ్లిష్) విజేతలకు స్థానిక ఎస్కేవిటి పాఠశాలలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ బహుమతి ప్రదానోత్సవం కార్యక్రమం బుధవారం నిర్వంచారు. "డిజిటల్ న్యాయపాలన ద్వారా సమర్థ, సత్వర పరిష్కారం" ను ఎంపిక చేశారు. పాఠశాల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో ఇంగ్లీష్ వక్త ృత్వ పోటీలో ప్రథమ బహుమతి - పి. తేజస్విని (ఎస్‌కేవీటీ ఈఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రూ.5,000,

ద్వితీయ బహుమతి - జె. అవినాష్ (జెడ్పిహెచ్ఎస్, పెద్దేవం) - రూ.3,000,

త ృతీయ బహుమతి - ఆర్. నవ్యశ్రీ (లిటిల్ ప్యారడైజ్ స్కూల్) - రూ.2,000 అందుకున్నారు. ఇంగ్లీష్ వ్యాసరచన పోటీలోప్రథమ బహుమతి -ఎస్. తేజస్విని (జెడ్పిహెచ్ఎస్, ప్రభాకర్ నగర్) - 5,000,ద్వితీయ బహుమతి - వి. హరిచరణ్ (జెడ్పిహెచ్ఎస్, కటకోటేశ్వరం) -రూ.3,000,

త ృతీయ బహుమతి - కె. మాధురి (జెడ్పిహెచ్ఎస్, ఓల్డ్ టౌన్, అనపర్తి) - 2,000 పొందారు. తెలుగు వక ృత్వ పోటీలోప్రథమ బహుమతి - జి. సునీత (జెడ్పిహెచ్ఎస్, పులగుర్త) - 5,000,

%ద్వితీయ బహుమతి - కె. భవజ్ఞ శ్రీ (లిటిల్ ప్యారడైజ్ స్కూల్) -3,000,

%త ృతీయ బహుమతి - కె. వర్షిణి (ఏపీఎస్‌డబ్ల్యుఆర్ స్కూల్) - 02,000 అందుకున్నారు. తెలుగు వ్యాసరచన పోటీలోప్రథమ బహుమతి - జి. సూర్య ప్రకాష్ (జెడ్పిహెచ్ఎస్, గోపాలపురం) - 5,000,ద్వితీయ బహుమతి - పి. భాగ్య చరణ్య (ఏపీఎస్‌డబ్ల్యుఆర్ స్కూల్) - 3,000,త ృతీయ బహుమతి - కె. వైష?వి (జెడ్పిహెచ్ఎస్, రఘుదేవపురం) - 2,000 పొందారు. జూనియర్ కళాశాల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లోలి (తెలుగు మీడియం)

పి. వీరబాబు (ప్రభుత్వ జూనియర్ కళాశాల, గోకవరం) -ప్రథమ బహుమతి 5,000,టి. యశస్విని (ప్రభుత్వ జూనియర్ కళాశాల (బి), కొవ్వూరు) - ద్వితీయ బహుమతి 3,000,జి. గోపిక (ప్రభుత్వ జూనియర్ కళాశాల, యెర్నగూడెం) - త ృతీయ బహుమతి 2,000 సాధించారు.

ఇంగ్లీష్ మీడియం వ్యాసరచనలో వి. మణికంఠ ప్రభుత్వ జూనియర్ కళాశాల, రాజమహేంద్రవరం) - ప్రథమ బహుమతి 5,000, పి. సౌజన్య (ప్రభుత్వ జూనియర్ కళాశాల, గోకవరం) - ద్వితీయ బహుమతి 3,000,

ఎన్. జ్యోత్స్న (ప్రభుత్వ జూనియర్ కళాశాల, యెర్నగూడెం) - త ృతీయ బహుమతి 2,000 అందుకున్నారు.

జూనియర్ కళాశాల వక్త ృత్వ పోటీల్లో తెలుగు మీడియంలో వై. శ ృతి (ప్రభుత్వ జూనియర్ కళాశాల (బి), కొవ్వూరు) - ప్రథమ బహుమతి 5,000,

వి. మణికంఠ (ప్రభుత్వ జూనియర్ కళాశాల, రాజమహేంద్రవరం) -ద్వితీయ బహుమతి 3,000,

ఎస్. దివ్య (ప్రభుత్వ జూనియర్ కళాశాల, రంగంపేట) -త ృతీయ బహుమతి 2,000 సాధించారు.

ఇంగ్లీష్ మీడియంలోబి. సత్య (ప్రభుత్వ జూనియర్ కళాశాల, ధవలేశ్వరం) - ప్రథమ బహుమతి 5,000,

జి. కీర్తిక (ప్రభుత్వ జూనియర్ కళాశాల, రాజమహేంద్రవరం) - ద్వితీయ బహుమతి 3,000,జెషన్ముఖ్ (ప్రభుత్వ జూనియర్ కళాశాల (జి), నిడదవోలు) - త ృతీయ బహుమతి 2,000 పొందారు

# బొబ్బర్లంక-వద్దిపర్రు రహదారి మరమ్మతులకు .70 లక్షలు రూ మంజూరు - ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 24:** ఆత్రేయపురం మండలం బొబ్బర్లంక నుంచి వద్దిపర్రు వరకు రహదారి విస్తరణ పనుల కోసం రూ.35 కోట్లతో ప్రతిపాదనలు ఇప్పటికే ప్రభుత్వానికి పంపినట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. ఈ ప్రతిపాదనలకు ప్రభుత్వ అనుమతులు త్వరలో రానున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



ఇదే రహదారిపై ప్రస్తుత మరమ్మత్తు పనుల కోసం ఆర్ అండ్ బి నిధుల నుంచి రూ.70 లక్షలు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే వెల్లడించారు.

అలాగే మెర్లపాలెం నుంచి లొల్ల వరకు నూతన రహదారి నిర్మాణానికి ఆర్ అండ్ బి నిధుల ద్వారా రూ.3 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని ఆయన చెప్పారు.

# ఎంపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ




**ఏలూరు, పెన్ పవర్ డిసెంబర్ 24:** ఏలూరు శాంతి నగర్ లోని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ జరిగింది. వివిధ ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతూ, వైద్యం కోసం ఆర్థిక సాయం కోరుతూ ఎంపీ కార్యాలయానికి వచ్చిన 66 మంది లబ్ధిదారులకు 45 లక్షలు విలువైన సి.ఏం.ఆర్.ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందరరేగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ.. ఆర్థిక పరిస్థితి సహకరించక, వైద్యం చేయించుకునే స్తోమతు లేక ఇబ్బందులు పడుతున్న తమను సి.ఏం.ఆర్.ఎఫ్ ద్వారా ఆదుకున్న ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ కు జీవితాంతం రుణపడి ఉంటామని చెప్పారు. ఈ సందరరేగాఎంపీ పుట్టా మహేష్ కుమార్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులకు క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కార్యాలయ సిబ్బంది, పోలవరం నియోజకవర్గానికి చెందిన టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

★ రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, అక్రమ మద్యం, జూదంపై ప్రజలకు సూచనలు

★ గంగవరం ఎస్ఐ వెంకటేష్




**గంగవరం, పెన్ పవర్ , డిసెంబర్ 24:** పండగల నేపథ్యంలో గ్రామాల్లో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని గంగవరం ఎస్సై వెంకటేష్ హెచ్చరించారు. బుధవారం గంగవరం మండలం గోరగుమ్మి లో పీసా గ్రామసభ సందరరేగా ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతా చర్యలు, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ఉద్యోగ మోసాలు, ఎన్‌డీపీఎస్ చట్టం, ఐడీ మద్యం, కోడి పందాలు, జూదం వంటి అంశాలపై గ్రామ ప్రజలకు విస్త ృతంగా అవగాహన కల్పించారు. ఈ సందరరేగా ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాపాయానికి దారి తీస్తుందని హెచ్చరించారు. అలాగే సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దని సూచించారు. ఉద్యోగాల పేరుతో మోసాలు చేస్తున్న దళారులను నమ్మవద్దని, ధ ృవీకరణ లేని ప్రకటనలను దూరంగా ఉంచాలని అన్నారు. ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం గంజాయి నాటు సారా డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగం, రవాణా నేరమని, ఇటువంటి కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన శిక్షలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే ఐడీ మద్యం తయారీ, విక్రయాలు చట్ట విరుద్ధమని, కోడి పందాలు, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాల వల్ల కుటుంబాలు, సమాజం నష్టపోతాయని తెలిపారు. పండగలను కుటుంబ సభ్యుల మధ్య సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవాలని, జూదాలు జోలికి వెళ్లొద్దని ఆయన సూచించారు. గ్రామాన్ని నేర రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ అవగాహన సదస్సులో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## వాంబే కాలనీలో పేదలకు రగ్గులు పంపిణీ చేసిన తెలుగుదేశం నాయకులు గోరంట్ల



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 24:** గోరంట్ల శాంతారామ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, తెలుగుదేశం పార్టీ వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవి రామ కిరణ్ జన్మదిన సందర్భంగా స్థానిక 16వ వార్డు, ఆవ వాంబే కాలనీలో జీఎస్ ఫౌండేషన్, ఎన్టీఆర్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో పేదలకు రగ్గులు పంపిణీ చేశారు. 16 వార్డు ఇన్చార్జి చలుమూరి సత్యనారాయణ, శీలం గోవిందు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ గోరంట్ల రవి రామ కిరణ్ స్వయంగా పాల్గొని పేదలకు రగ్గులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గోరంట్ల మాట్లాడుతూ, తన తండ్రి
శాంతారామ్ ఆశయం మేరకు పేద ప్రజలకు ,విద్యా ,వైద్య రంగాల్లో సామాజిక , ఆర్థిక సేవలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన , బిజెపి నాయకులు సింగవరపు సత్యనారాయణ, అడపా వరప్రసాద్, కుక్కల రమేష్, భాస్కర్ రావు, బొంగురోతి నాగేశ్వరరావు, పల్ల శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు .ం

## అమలాపురం టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షులు మారిశెట్టి వెంకటేశ్వర్లు




**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 24:** మండలంలో వసంతవాడ గ్రామానికి చెందిన మారిశెట్టి వెంకటేశ్వర్లు అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అమలాపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులుగానియమితులయ్యారు. పార్టీ అధిష్టానం తీసుకున్న ఈ నిర?యంతో నియోజకవర్గంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.పార్టీ పటిష్టత, ప్రజాసేవ, క్రమశిక్షణతో కూడిన రాజకీయ ప్రస్థానం కారణంగా మారిశెట్టి
వెంకటేశ్వర్లును ఈ కీలక బాధ్యతకు ఎంపిక చేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు. పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి పార్లమెంట్ స్థాయి వరకు మరింత బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ శుభ సందర్భంగా ఆత్రేయపురం మండల నాయకులు,
అమలాపురం నియోజకవర్గ నాయకులు, పార్టీ కార్యకర్తలు మారిశెట్టి వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ అభివ ృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని, పార్టీ అధిష్టానం అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానని మారిశెట్టి వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా తెలిపారు.

## డ్వాక్రా సభ్యులకు అన్ని పథకాలు అందాలి




**కాట్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 24:** ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు అందిస్తున్న పథకాలు అందరికీ అందించాలని డిఆర్డిఏ ఇంచార్జ్ పిడి ఆదియ తెలిపారు. మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో బుధవారం సభ్యులకు ఏపీఎం శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది. శ్రీనిధి ఏజీఎం హేమ అదికారులు పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న డ్వాక్రా పథకాలను వివరించారు.
పల్లంకుర్రు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ పరిధిలో లబ్ధిదారుడు అయినటువంటి బలసాది భైరవ స్వామికి 10 లక్షల రూపాయిలు పి ఎం ఎ జి పి ప్రొసీడింగ్స్ అగరవత్తుల తయారీ యూనిట్ కి అందచేయటం జరిగింది.
ఈ సమావేశానికి నాగార్జున,
గ్రామ సంఘాల సబ్యులు , సీసీలు లు అకౌంటెంట్ పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధ్యాక్షుడుగా కందుల చిట్టిబాబు, జిల్లా ఆఫీస్ ఇన్ఛార్జిగా కోర్పు సాయితేజ

**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 24:** తెలుగుదేశం పార్టీలో నమ్ముకున్న వారికి అన్యాయం జరగదని, వారిని ఎప్పటికైనా పార్టీ గుర్తిస్తుందని మళ్లీ రుజువైంది. తెలుగుదేశం పార్టీ జిల్లా కమిటీలో సభ్యులు పేర్లను పార్టీ విడుదల చేసింది. జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం నుంచి ఇద్దరు నాయకులకు అవకాశం దక్కింది. గండేపల్లి మండలం జడ్. రాగంపేట గ్రామానికి చెందిన కందుల చిట్టిబాబు జిల్లా ఉపాధ్యాక్షుడుగా నియమితులైతే, జిల్లా ఆఫీస్ ఇన్ఛార్జిగా కోర్పు సాయితేజలు నియమింపబడ్డారు. కందుల చిట్టిబాబు గత%శీ% లో తెలుగుదేశం ప్రభుత్వంలో మండల పార్టీ ప్రెసిడెంట్గానూ, ఆత్మ చైర్మన్గానూ, గత 30 సంవత్సరాలుగా జడ్.రాగంపేట సర్పంచిగానూ కొనసాగుతున్నారు. కోర్పు సాయితేజ తెదేపా యువనాయకుడుగానూ, జిల్లా ఉపాధ్యాక్షుడుగానూ ఇప్పటి వరకు పదవులు చేపట్టారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా ప్రెసిడెంట్ జ్యోతుల నవీన్ కుమార్ లు తమ మీద ఉన్న నమ్మకంతో ఈ పదవులు ఇచ్చారని ఆనందం వ్యక్తం చేశారు. తమ మీద ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుని, పార్టీకి కార్యకర్తల అభ్యున్నతికి మరింత పనిచేస్తామని కందులు చిట్టిబాబు కోర్పు సాయి తేజ లు తెలియజేశారు.



## రాజవరం నది కోత ప్రాంతం పరిశీలన - చిర్ల జగ్గిరెడ్డి

**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 24:** ఆత్రేయపురం మండలం రాజవరం గ్రామంలో ఇటీవల నది కోతకు గురైన ప్రాంతాన్ని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ నది కోత కారణంగా గ్రామంలోని విలువైన లంక భూములు, పంట పొలాలు ప్రమాదంలో పడిపోయి ఉన్నాయి. ఈ ప్రాంతం ఏటిగట్టు కూడా ముప్పుపోసే పరిస్థితిలో ఉందని ఆయన తెలిపారు.
చిర్ల జగ్గిరెడ్డి, "ప్రభుత్వం డిజాస్టర్ మేనేజ్మెంట్ విభాగం ద్వారా వెంటనే ఈ సమస్యపై ద ృష్టి పెట్టి, నష్ట నివారణ చర్యలు చేపట్టాలి. గ్రామస్తుల ఆస్తులు, పంటలు, జీవనాధారాలు రక్షణలో ఉండేలా క ృషి జరగాలి" అని అభ్యర్థించారు.
ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు విచ్చేశారు. పరిశీలనలో నది అంచులు, కూలిన తీర ప్రాంతాలు, లంక భూముల పరిస్థితులు ఒకొక్కటిగా చూడటం జరిగింది. చిర్ల జగ్గిరెడ్డి గ్రామ ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని, అవసరమైతే వెంటనే రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు.



## నలుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 24:** జగ్గంపేట మండలం రాజపూడి గ్రామ శివారు పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో బుధవారం జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.10,030 నగదు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేశారు. జగ్గంపేట మండల గ్రామాల్లో ఎవరైనా కోడిపందాలు, గుండాట, పేకాట, బొమ్మ బొరుసు వంటి జూద క్రీడలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడైనా జూద క్రీడలు ఆడినట్లు సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని ఎస్సై రఘునాథరావు సూచించారు.

## మాజీ ఎంపీ భరత్ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

### మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాళ్ళ ధ్వజం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 24:** మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని, మీ పార్టీ అధినేత జగన్ మెప్పుకోసం తెలుగు దేశం పార్టీ నాయకులపై, ప్రజా ప్రతినిధులపై తప్పుడు ఆరోపణలు, విమర్శలు మాట్లాడితే సహించేది లేదని తెలుగుదేశం పార్టీ నగర మహిళా నాయకురాళు ్ళ భరత్ వ్యవహార శైలి పై ధ్వజమెత్తారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో బుధవారం బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు మాలే విజయలక్ష్మి , తురకల నిర్మల మాజీ కార్పొరేటర్లు కోసూరు చండీప్రియ, గొర్రెల సత్యవాణి, ద్వారా పార్వతి సుందరి, కప్పల వెలుగు కుమారి, మహిళలు మాట్లాడారు. ఈ సందర్భంగా మాలే విజయలక్ష్మి మాట్లాడుతూ, ఆదిరెడ్డి వాసు కుటుంబానికి రాజకీయ వారసత్వ చరిత్ర ఉందని , నిత్యం ఆ కుటుంబం ప్రజా జీవితంలో మమేకమై ఉంటుందన్నారు. భవాని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వేల మంది పేద ప్రజలకు, విద్యార్థిని విద్యార్థులకు చేయూత అందిస్తున్న ఆ కుటుంబాన్ని రోడ్డున పడేసి బురద జల్లడం హాస్యాస్పదమన్నారు. గత ఐదేళ్లు ఎంపీగా అధికారంలో ఉన్నప్పుడు నగరంలో ఒక్క అభివ ృద్ధి పనైనా చేసిన దాఖలాలు లేవని ,చేసిన పనులు కూడా నాణ్యత లేకుండా కమిషన్ కోసం కక్కుర్తి పడి చేసినవే నన్నారు. 18 నెలల్లోనే ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు నగరంలో ఎన్నో అభివ ృద్ధి పనులను చేయడం జరిగిందన్నారు. ఎంపీ హయాంలో రెచ్చిపోయిన బ్లేడ్ బ్యాచ్లు , రౌడీయిజం , గంజాయి బ్యాచిలు ఈ 18 నెలల కాలంలో గణనీయంగా తగ్గిపోయారని, వారిపై కేసులు , పి డి చట్టం ప్రయోగించడం చేస్తున్నామన్నారు. . వైసిపి మహిళా మణుల్లారా జగన్ ప్రభుత్వంలో మహిళలపై ,బాలికలపై జరిగిన అత్యాచారాలు, హత్యాకాండలు గుర్తుకు రావడం లేదా అని ప్రశ్నించారు. ఇటీవల నగరంలో బాలిక అత్యాచారం లో నిందితులకు వైసిపి మహిళలు కొమ్ము కాసిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. మాజీ కార్పొరేటర్ కోసూరు చండీప్రియ మాట్లాడుతూ నగరంలో మంత్రి లోకేష్ పర్యటనలో ఆదిరెడ్డికి కుటుంబానికిప్రజలు , మహిళల ఆదరణ చూసి ఓర్వ లేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మంత్రి లోకేష్ స్వయంగా ఆదిరెడ్డి కుటుంబానికి అండగా నిలుస్తామని చెప్పారన్నారు. లోకేష్ నగర పర్యటన విజయవంతం కావడం బట్టి మాజీ ఎంపీ భరత్ కు కనువిప్పు కలగాలన్నారు. కుల,మత, విష సంస్క ృతులను, నేర ప్రవ ృత్తి రాజకీయాలను ప్రోత్సహిస్తున్న ఆ పార్టీ అదినేత జగన్ ను చూసి స్థానిక నాయకులు రెచ్చిపోతే సహించేది లేదన్నారు. ప్రజలేమి అమాయకులు కారని అన్ని గమనిస్తున్నారన్నది తెలుసుకోవాలన్నారు. తురకల నిర్మల మాట్లాడుతూ, రాజకీయాల్లో ఉన్న భరత్ రాజకీయాలు హుందా గా చేయాలని, వ్యక్తిగత విషయాలకు వెళితే తాము కూడా వ్యక్తిగత విషయాలు మాట్లాడాల్సి వస్తుందని హెచ్చరించారు

## దమ్ము చక్రాలతో ట్రాక్టర్ రోడ్డెక్కితే సీజ్ చేస్తాం

- జగ్గంపేట సీఐ, ఎస్సై హెచ్చరిక



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 24:** దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు రోడ్డెక్కితే ఆ వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్, ఎస్సై టి.రఘునాథరావు హెచ్చరించారు. బుధవారం వారు జగ్గంపేట మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు, రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి ప్రజలకు తారు, సిమెంట్ రోడ్డులను వేస్తే కొంత మంది ట్రాక్టర్ డ్రైవర్లు దమ్ము చక్రాలు మార్చుకోవడానికి బద్ధకించి దమ్ము చక్రాలతో రోడ్డుల మీద నడిపి రోడ్డులను ధ్వంసం చేస్తున్నారన్నారు. ఈ సమస్య జగ్గంపేట, గండేపల్లి మండలాల్లో ఎక్కువ ఉందని రైతులు, ప్రజలు గమనించి మన రోడ్లను కాపాడుకోవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. ఎవరైనా ట్రాక్టర్ డ్రైవర్లు పళ్ళ చక్రాలతో కూడిన ఏ వాహనము అయినా నెంబర్ తో సహా వీడియో తీసి పోలీసులకు పంపాలని ప్రజలను కోరారు. ప్రివెన్షన్ ఆఫ్ డ్యామేజ్ టు పబ్లిక్ ప్రాపర్టీ యాక్ట్ ప్రకారం సదరు వాహనాలను స్వాధీనం చేసుకుని కఠినమైన సెక్షన్ల తో క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. అలాగే ఎంవీ యాక్ట్ ప్రకారం కూడా భారీగా జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. దీనిపై పోలీస్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు.

## అసిస్టెంట్ ప్రొఫెసర్ "ఫుర్ఖాన్ నదీమ్"కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ



**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 24 :** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఇఇఇ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న "ఫుర్ఖాన్ నదీమ్"ఎన్.ఐ.టి. సిల్చార్ అస్సాం నుండి డాక్టరేట్ సాధించినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో.ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్.ఐ.టి. సిల్చార్ అస్సాం కు చెందిన ప్రొఫెసర్ డా.అరుప్ కుమార్ గోస్వామి మరియు ఎం.ఎన్.ఎన్ ఐ టి అలహాబాద్ కు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డా. ప్రశాంత్ కుమార్ తివారి నేత ృత్వంలోని " ఫుర్ఖాన్ నదీమ్" సమర్పించిన "థీసిస్ శీర్షిక: "స్ట్రాటజిక్ మేనేజ్మెంట్ ఆఫ్ వి పి పి ఫర్ డి రెగ్యులేటర్ ఎనర్జీ మర్కెట్స్ ఇన్ స్మార్ట్ గ్రిడ్ ఎన్విరాన్మెంట్ " అనే అంశంపై డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. "డా. " ఫుర్ఖాన్ నదీమ్" భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆదిత్య అధినేత, యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ . డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్. ప్రో. ఎం.బి. శ్రీనివాస్. ప్రో. వైస్ ఛాన్సలర్. డా. ఎస్. రమాశ్రీ, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డా. రవి తంగజన్, రిజిస్ట్రార్ డా జి.సురేష్, విభాగాధిపతి. డా. వీరంకి శ్రీనిసరావు మరియు వివిధ విభాగాల విభాగాధిపతులు ఉపాధ్యాయ సిబ్బంది "డా. " ఫుర్ఖాన్ నదీమ్" కి అభినందనలు తెలిపారు.

# ఏలూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేలా శాయశక్తుల కృషి చేస్తా

* జిల్లా టీడీపీ అధ్యక్షులు బడేటి చంటి



**ఏలూరు, డిసెంబర్ 24 పెన్ పవర్:** ఏలూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేలా శాయశక్తుల క ృషి చేస్తానని, క్యాడర్ ఎక్కడా దెబ్బ తినకుండా మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ ముఖ్య నాయకులను అందర్నీ సమన్వయం చేసుకొని ముందుకెళ్తానని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం విజయాలు కూటమి ఖాతాలో వేసి జిల్లా పార్టీ ప్రతిష్ట పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎంతో నమ్మకంతో జిల్లా సారధ్య బాధ్యతలను తనకు అప్పగించారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం క ృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఏలూరు పవర్ పేట లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం చింతలపూడి నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి నూతన జిల్లా అధ్యక్షులు బడేటి చంటిని అభినందనలతో ముంచెత్తారు. భారీ గజమాలను వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో జిల్లా పార్టీ బడేటి చంటి మాట్లాడుతూ అందర్నీ కలుపుకునే మనస్తత్వం, సమన్వయం చేసుకునే వ్యక్తిత్వం ఉన్న మీరే జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ తన పేరును ప్రతిపాదించారని, దీనికి జిల్లాలోని ప్రజా ప్రతినిధులు అందరూ మద్దతు తెలిపినందుకు ఆయన క ృతజ్ఞతలు తెలిపారు. తాను ఏ విషయంలోనైనా ఆచితూచి నిర?యం తీసుకుంటానని, ఒకసారి నిర?యం తీసుకున్న తర్వాత వెనకడుగు వేసే ప్రసక్తే ఉండదని స్పష్టం చేశారు. వైసీపీ నాయకుల ఉడత ఊపులకు భయపడవద్దని, ఎవరినైనా సమర్థవంతంగా ఎదుర్కొనే సత్తా తెలుగుదేశం పార్టీకే సొంతమని పేర్కొన్నారు. ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా అందరూ సమిష్టిగా నిర?యం తీసుకుంటే ఎటువంటి అపార్థాలకు తావుండదని చంటి పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని ,దీంతో ప్రజాభిమానం మరింత పెరిగిందని, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. కార్యకర్తలకు నిజమైన గౌరవం లభించేది తెలుగుదేశం పార్టీలోనేనని అన్నారు. కార్యకర్తలు అందరికీ ఒకేసారి పదవులు కట్టబెట్టడం సాధ్యపడదని, అయితే పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి గుర్తింపు లభించేలా తాను క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాయకుడు అందుబాటులో ఉంటే సమస్యలకు తావుండదని, తాను వారంలో ఐదు రోజులపాటు పార్టీ కార్యాలయంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని చెప్పారు. చింతలపూడి పోలవరం కైకలూరు నియోజకవర్గాల పరిధిలో చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని, వాటిని సీనియర్ నాయకులతో కమిటీ వేసి పరిష్కరించేందుకు క ృషి చేస్తానన్నారు. అప్పటికీ సమస్య పరిష్కారం కాకపోతే తానే స్వయంగా రంగంలోకి దిగి అందర్నీ సమన్వయం చేసేందుకు క ృషి చేస్తానని చెప్పారు. తనకు ఎటువంటి గ్రూపులు గాని, స్వార్థం కానీ లేదని ,కేవలం తెలుగుదేశం పార్టీ విజయం సాధించడమే ఏకైక లక్ష్యంతో పని చేస్తానని పేర్కొన్నారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా అభ్యర్థులను నిలబెట్టి నూటికి నూరు శాతం విజయాలను సొంతం చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ క ృషి చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి రామక ృష?, కామవరపుకోట మండల టిడిపి అధ్యక్షులు కిలారు సత్యనారాయణ, రంగాపురం సర్పంచి ముసునూరి రాము, టీ నర్సాపురం మండలం అధ్యక్షులు నాయుడు రామక ృష?, నాయకులు జయవరపు శ్రీరామ్మూర్తి, చేకూరి అంకమరావు, సాయిల సత్యనారాయణ, తూతా లక్ష్మణరావు, ఆకుమర్తి రామారావు,ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి ఏలూరు నగర పార్టీ అధ్యక్షులు చోడే వెంకటరత్నం,పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యాన విశ్వవిద్యాలయం విద్యార్థులు తమ ఆలోచనలతో ఉద్యాన రంగంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా మారాలి.

* గోపాలపురం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం. వెంకటరాజు .



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 24.**

డా. వైఎస్ ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. కె.ధనుంజయరావు గోపాలపురం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం. వెంకటరాజు వారి క్యాంప్ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలసి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రివర్యులు లోకేష్ తనకు ఇచ్చిన అవకాశానికి క ృతజ్ఞతలు తెలియచేశారు.

ఈ సందర్భంగా, శాసనసభ్యులు ఉపకులపతి డా.కె. ధనుంజయరావు అభినందనలు తెలియచేశారు.

ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, "రైతు పొలాలకి, ఉద్యాన విశ్వవిద్యాలయానికి నిరంతర అనుసంధానం ఉండేలా చూడాలని" కోరారు.

"ఉద్యాన విశ్వవిద్యాలయం విద్యార్థులు తమ ఆలోచనలతో ఉద్యాన రంగంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా మారాలని తమ ప్రభుత్వ ఆలోచన", అని తెలియచేశారు.

డా వై ఎస్ ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం నకు తన సహకారం ఎల్లప్పుడు ఉంటుందని శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు తెలియచేశారు.

# యూరియా అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తప్పవు

* జగ్గంపేట ఏడిఏ, ఏవో హెచ్చరిక



**జగంపేట, పెన్ పవర్, డిసెంబర్ 24:** ఎరువుల డీలర్లు యూరియాను అధిక ధరలకు అమ్మినా, యూరియాతోపాటు రైతులకు అనవసర వస్తువులు అంటగడితే చర్యలు తప్పవని జగ్గంపేట ఏడిఏ జి.శ్రీనివాస్, జగ్గంపేట వ్యవసాయ అధికారి ఎస్.నరసింహం హెచ్చరించారు. బుధవారం జగ్గంపేట మార్కెట్లో ఎరువులు అమ్ముతున్న డీలర్ల వద్ద వ్యవసాయ అధికారులు తనిఖీలు చేపట్టారు. యూరియా నిల్వలు రైతులకి విక్రయించేటప్పుడు వ్యవసాయ శాఖ రైతు సేవ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న యూరియా కార్డులు తెచ్చుకొని వాటి ఆధారంగానే ఎరువులు కొనుక్కోవాలని సూచించారు. వరికి మూడున్నర బస్తాలు, మొక్కజొన్నకి నాలుగున్నర బస్తాలు, ఉద్యాన పంటలకి ఒకటిన్నర బస్తా ఎకరాకు ఈ దాల్వపంట మొత్తంలో అందజేయడం జరుగుతుందన్నారు. ఆ విధంగానే యూరియా కార్డ్ లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులందరికీ జగ్గంపేట, గండేపల్లి మండలాల్లో అవసరమైన యూరియా రెండు రోజుల్లో రైతు సేవా కేంద్రాలు, సొసైటీలు, గ్రోమోర్ సెంటర్లు మరియు డీలర్ల ద్వారా గూడ్స్ రైలు వచ్చిన వెంటనే సరఫరా చేస్తారన్నారు. కాబట్టి రైతులు యూరియా దొరకట్లేదని ఆందోళన చెందవద్దని పంటకు కావాల్సిన యూరియా అందుబాటులో ఉంటుందని తెలిపారు. యూరియా కొరత ఉందని ఎవరైనా చెప్పిన దానిపై ఆందోళన చెందవద్దని రైతులకు భరోసా ఇచ్చారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 24:** డీలర్లు ఎరువులు అధిక అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాదిరి హెచ్చరించారు. కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో బుధవారం రైతులకు యూరియా కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధామాధురి మాట్లాడుతూ రబీ సాగుకు, ఇతర పంటలకు యూరియా కార్డుల ద్వారానే రైతులకు యూరియా విక్రయిస్తున్నట్లు తెలిపారు. రైతు పంట విస్తీరా?న్ని బట్టి ఎరువులు సొసైటీ, డీలర్లు, ఆర్ఎస్కే ల ద్వారా మూడు విడతలుగా రైతులకు అందజేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని సుధామాధురి తెలిపారు. ప్రైవేటు డీలర్లు ఎవరైనా ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బండారు వి.డి.వరప్రసాద్, గ్రామ వ్యవసాయ సహాయకులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# యూటిఎఫ్ జిల్లా కార్యవర్గంలో ఎంపికైన తాళ్లపూడి మండల ఉపాధ్యాయులు



**తాళ్లపూడి, పెన్ పవర్, డిసెంబర్ 24:** తాళ్ళపూడి మండలం బల్లిపాడు గ్రామంలో జరిగిన యూటీఎఫ్ తూర్పు గోదావరి జిల్లా నూతన కౌన్సిల్ సమావేశంలో తాళ్లపూడి హైస్కూల్ కి చెందిన ఉపాధ్యాయుడు డి.మనోజ్ కుమార్ జిల్లా కార్యదర్శి గాను, సూరయ్యపేట పాఠశాలలో పని చేస్తున్న ఎం.రవి జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ యూటీఎఫ్ నియమ నిబంధనలకు కట్టుబడి, విద్యా, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తానన్నారు. వీరిని యూటీఎఫ్ తాళ్లపూడి మండల అధ్యక్షుడు బి.శంకర్, ప్రధాన కార్యదర్శి టి.క్రాంతికుమార్, ట్రెజరర్ టి.వెంకటరమణ, ఉపాధ్యక్షుడు జె.లక్ష్మీపతి కుటుంబ సంక్షేమ కార్యదర్శి డి.రాము, బి.విజయబాబు, సిహెచ్.శ్రీనివాస్, కె.క ృష?వేణి, ఎమ్.రాజకుమారి, కె.ప్రసన్న కుమార్, తదితర ఉపాధ్యాయులు అభినందించారు.

# పాడైన రోడ్లు, పుంత రోడ్లను నూతన నిర్మాణం, పునర్నిర్మాణం చేపట్టి త్వరగా పూర్తిచెయ్యాలి.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 24.** తాడేపల్లిగూడెం పట్టణ పరిధిలో ఉన్న పాడైన రోడ్లు, పుంత రోడ్లను నూతన నిర్మాణం, పునర్నిర్మాణం చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పలు ప్రాంతాలను పరిశీలించారు. ఇందులో భాగంగా ఎఫ్సీఐ కాలనీ రోడ్డు నంబర్ 6 ఎదురుగా ఉన్న బాపూజీ పుంత రోడ్డు ప్రారంభం నుంచీ బ్రాందీ షాపు వరకూ ఉన్న రోడ్డును ఆయన తొలుత పర్యవేక్షించారు. అక్కడి నుంచీ బ్రాందీ షాపు నుంచి హిందూ శ్మశానవాటిక మీదుగా ప్రభుత్వ ఆసుపత్రి వరకూ వెళ్లే రోడ్డును కూడా ఆయన పరిశీలించారు. అలాగే సత్యవతి నగర్ చెట్ల రోడ్డులో పంపుల చెరువు దగ్గరలో ఉన్న అపార్మెంట్ కు వెళ్లే రోడ్డును కూడా ఆయన పరిశీలించడం జరిగింది. అలాగే పట్టణంలో ఇంకొన్ని చోట్ల పాడైన రోడ్లను ఆయన పరిశీలించారు. పరిశీలించిన రోడ్లకు మరమ్మత్తులు, పునర్నిరామన్ నిర్మాణ పనులు వేగవంతం చేసే విధంగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్ ఏసుబాబు సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే జడ్పీ స్కూల్ గ్రౌండ్ లో జరుగుతున్న అభివ ృద్ధి పనులను కూడా ఆయన అధికారులు, నాయకులతో కలిసి పర్యవేక్షించారు. ఇక్కడి అభివ ృద్ధి పనులు అన్నిటికీ సుమారు రెండు కోట్లు నిధులు అవసరం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ భాగస్వామ్యం కోసం అభ్యర్థించనున్నట్లుగా ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పాలూరి వెంకటేశ్వరావు, పైబోయిన రఘు, తోట రాజా,మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, పిడుగు రామ్మోహన్ బ్రదర్, రామ్ లక్ష్మణ్, అడ్డగర్ల సురేష్, ఎన్ వి సత్యనారాయణ, తదితరులు ఉన్నారు

# మండలంలో ఘనంగా పిసా ఆవిరావే దినోత్సవం

**వై రామవరం, పెన్ పవర్, డిసెంబర్ 24:** మండలంలో పిసా గ్రామాలలో ఆవిరావే దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.

పంచాయితీ ఎక్స్టెన్షన్ టు షెడ్యూల్ ఏరియా యాక్ట్( పీసా యాక్ట్ ) 1996 సంవత్సరంలో చట్టం చేయడం జరిగిందని తెలిపారు. పిసా యాక్ట్ డిసెంబర్ 24వ తేదీ నుండి అమలులోకి వచ్చిందన్నారు. ప్రభుత్వ ఆదేశాలతో డిసెంబర్ 24వ తేదీని పిసా ఆవిరావే దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. గిరిజన హక్కులకు రక్షణ, స్థానిక సంస్థల బలోపేతం, పంచాయతీ పాలనలో ప్రజలను భాగస్వామ్యం చేయడం పీసా చట్టం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. పిసా గ్రామాలలో ప్రజా ప్రతినిధులు అంటే



ఎంపీటీసీలు,సర్పంచులు, పీసా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, ఆయా సచివాలయాల సిబ్బంది, ప్రజలతో పీసా గ్రామసభలు విజయవంతంగా జరిగాయని తెలిపారు.

# ప్రభుత్వం పర్యాటక రంగానికి ప్రాధాన్యత - జగదీశ్వరి విజయ్

**గోపాలపురం/పోలవరం, పెన్ పవర్, డిసెంబర్ 24.** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర క్రీడ సాధికారిక సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, టిడిపి రాష్ట్ర గిరిజన సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు విజయ్ నాయక్ దంపతులు అన్నారు. గోదావరిలో విహారయాత్ర చేసే కొత్త లాంచీని జగదీశ్వరి విజయ్ దంపతులు బుధవారం ప్రారంభించారు.నూతనంగా ఏర్పాటుచేసిన వారాహి హైటెక్ ఏసి బోటు లాంచనంగా ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడారు. విహారయాత్రలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. గోదావరికి అవతలి ఒడ్డున ఉన్న గండి పోచమ్మ గుడి నుండి పాపికొండల వరకు ఈ బోటులపై విహారయాత్ర చెయ్యడం ఆనవాయితీ అన్నారు. గోదావరిలో బోటుపై ప్రయాణం చేస్తూ ప్రక ృతి రమణీయతను తిలకిస్తూ ప్రజలు తన్మయత్వం పొందుతారు అన్నారు. అయితే బోటు యజమానులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రతిబోటులో ఉన్న లైఫ్ జాకెట్లు పర్యాటకులు ధరించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని కోరారు. గోదావరి నది తీరంలో పర్యటకులకు సరికొత్త అనుభూతిని అందిస్తున్న ఈ బోటు విహారయాత్ర ఆనందమయం కావాలని అన్నారు. అమ్మవారి దీవెనలు అందరికీ ఉండి ప్రతి ఒక్కరు ఉత్సాహంగా బోటుయాత్ర కు వెళ్లి సంతోషంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బోటు యజమానులు జగదీశ్వరి విజయ్ దంపతులను ఘనంగా సన్మానించారు.



# నిజాయితీ చాటుకున్న సైకిల్ మెకానిక్ వర్కర్ రాజు



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 24:** జగ్గంపేటలోని అంబేద్కర్ నగర్ కు చెందిన సైకిల్ మెకానిక్ వర్కర్ కడారి రాజుకు మంగళవారం రాత్రి జగ్గంపేట జేవియర్ జంక్షన్ వద్ద ఒక పర్సు దొరికింది. అందులో సుమారు రూ.50వేలు నగదు ఉండడంతో జగ్గంపేట పోలీస్ స్టేషన్ లో అందజేశాడు. దీంతో జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు ఆ పర్సు ఎవరిదనే దానిపై విచారణ చేపట్టి జేవియర్ జంక్షన్ సిసి ఫుటేజ్, దొరికిన పరసులోని ఐడెంటి ప్రూఫ్లను పరిశీలించి ఆ పర్సు గోకవరం రోడ్డుకు చెందిన బోర్వెల్స్ రాంబాబుదిగా గుర్తించారు. దీంతో పర్సను, పర్సులో ఉన్న నగదును ఎస్ఐ రఘునాథరావు చేతుల మీదుగా నగదు పోగొట్టుకున్న బాధితుడు రాంబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా నిజాయితీ చాటుకుని దొరికిన నగదును స్థానిక పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి బాధితులకు అందజేసిన కడారి రాజును ఎస్ఐ రఘునాథరావు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# జగ్గంపేట భాష్యం స్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 24:** జగ్గంపేట రావులమ్మ నగర్ లోని భాష్యం పాఠశాలలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ క్రిస్మస్ ఏసుక్రీస్తు జన్మానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే మతపరమైన సాంస్కృతిక పండుగ అన్నారు. ఈ పండుగను క్రైస్తవుల్లో అత్యధికులు మతపరంగానూ, క్రైస్తవేతరులు సాంస్క ృతిక సాంస్క ృతికంగాను జరుపుకుంటారన్నారు. అనంతరం పాస్టర్ ఆనంద్ కిషోర్ విద్యార్థులకు క్రిస్మస్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు శాంటా క్లాజ్ వేషధారణలు, క్రిస్మస్ ట్రీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామక ృష?, జోనల్ ఇంచార్జ్ గోవిందరాజు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ప్రిన్సిపాల్ వాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేసా మహోత్సవానికి హాజరైన రంపచోడవరం డివిజన్ ప్రజా ప్రతినిధులు..




**అడ్డతీగల, పెన్ పవర్, డిసెంబర్ 24:** పేసా మహోత్సవం 2025 సంవత్సరానికి సంబంధించి డిసెంబర్ 23, 24 రెండు రోజులు పాటు పోర్టు స్టేడియం అక్కయ్య పాలెం విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమం నకు అల్లూరి సీతారామరాజు జిల్లా రంప చోడవరం డివిజన్ ప్రజా ప్రతినిధులు హాజరయ్యా అని అడ్డతీగల ఎంపీడీవో కుమార్ తెలిపారు. వీరిలో కె.వెంకటలక్ష్మి,జెడ్పీటీసీవై.రామవరం. కె.మురళి ఎంపిపి దేవి పట్నం, కె.ఆనందరావుఎంపిపివై.రామవరం,ఎం.జోగిరెడ్డివైస్ఎంపిపి,వై.రామరం

కె. వంశీ క ృష? దొర ఎంపీటీసీ ముసురుమిల్లి,రంపచోడవరం

మండలం,లైజన్ అధికారిగా అడ్డతీగల ఎంపీడీవో కుమార్ పాల్గొన్నారు, ముఖ్య కార్య నిర్వహణ అధికారి జిల్లా ప్రజా పరిషత్ కాకినాడ ఉత్తర్వులను అనుసరిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఎంపీడీవో కుమార్ తెలిపారు .

## అఖిల్ విద్యాసంస్థల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 24:** కాకినాడ జిల్లా నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో ఉన్న అఖిల్ విద్యాసంస్థల్లో సంస్థ అధినేత ఇనకోటి గంగాధర్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాస్టర్లు జ్యోతి అమ్మ,తాకి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ క్రీస్తు ఆశీస్సులు అందరిపై ఉండాలని,ఏసుక్రీస్తు చూపిన బాటలో నడిచి,సర్వమానవాళి సుఖసంతోషాలతో ఉండాలన్నారు. ఈ సందరరేగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రత్యేక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందరరేగా అఖిల్ విద్యాసంస్థల అధినేత ఇనకోటి గంగాధర్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ,త్యాగం,మానవత్వానికి ప్రతీక అని తెలిపారు. విద్యార్థులు మంచి విలువలు, క్రమశిక్షణతో జీవితంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి మంచి నడవడిక,నైతిక విలువలు పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇనకోటి సునీత,స్కూల్ ఇంచార్జి నాగశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సొసైటీల రూ 500 కోట్ల రూపాయల బకాయిలను చెల్లించాలి

- ఆకలితో అలమటిస్తున్న కార్మికులను ప్రభుత్వం కాపాడాలి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 24:** రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా చేనేత సొసైటీలను , కార్మికులను చిన్నచూపు చూస్తుందని ఎన్నికల ముందు రాజకీయ హామీలు తప్ప క్షేత్రస్థాయిలో అమలు చేయడం లేదని ఆంధ్రప్రదేశ్ చేనేత కులాల సమైక్య రాష్ట్ర కన్వీనర్ పంపన రామక ృష? ఆవేదన చేశారు. జగన్ ప్రభుత్వంలోనూ ,ప్రస్తుత కూటమి ప్రభుత్వములోను చేనేత సొసైటీలకు సుమారు రూ.500 కోట్ల రూపాయలు బకాయి లు పడ్డాయని అన్నారు. దాంతో సొసైటీలు , కార్మిక కుటుంబాలు ఆర్థికంగా
సతమతమవుతూ, ఆకలితో అలమటిస్తున్నారని వాపోయారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కూటమీ ప్రభుత్వం గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఉచిత విద్యుత్తు అమలు చేయడం లేదని, జిఎస్టి పన్నులురద్దు చేయలేదని, చేనేత కుటుంబాలకు 25 వేల రూపాయలు పథకం అమలు చేయడం లేదని అన్నారు. చేనేతలకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సహాయ ,సహకారాలు ,పథకాలు అమలు కావడం లేదన్నారు. చేనేత కుటుంబాలు అసంఘటిత కార్మిక కార్మికులుగా మారిపోతున్నారని దేశానికి కళావ ృత్తైన అయిన చేనేత మగ్గం వర్క్ లో మరుగున పడిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమంచి ఆంజనేయ స్వామి గురు స్వామి మాట్లాడుతూ అన్నదాతలకు, వస్త్రదాతులకు అన్యాయం చేసిన ప్రభుత్వాలు మనుగడ సాగించలే వన్నారు . చేనేతలకు ఉన్న రాయితీలను బకాయిలను వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రభుత్వ స్పందించిన ఎడల రాష్ట్రవ్యాప్తంగా 18 చేనేత కులాల వారితో ఐక్య ఉద్యమం చేపడుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో పెనుగొండ శ్రీనివాస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికాభివృద్ధి చెందాలి : పోతుల మోహన్రావు

**గండేపల్లి పెన్ పవర్ డిసెంబరు 24** గండేపల్లి మండల కేంద్రం మహిళా శక్తి భవనంలో జరిగిన సి ఆర్ పి, ఈ నారీమణి కార్యక్రమంలో పాల్గొన్న గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ పోతుల మోహనరావు. ఈ సందరరేగా మోహన్ రావు మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపులు పెట్టి మహిళలు ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేలా చంద్రబాబు నాయుడు మహిళా ఆర్థిక అభివ ృద్ధికి పునాది వేశారని వేల రూపాయలతో మొదలైన ఈ



గ్రూపులు లక్షల రూపాయల్లో మహిళలు రుణం పొంది ఆర్థికంగా ఉంటున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొల్లంరెడ్డి రామక ృష?, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన వాలు కాలువ గండి పూడ్చివేత పనులు.



**-కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 24:** కిర్లంపూడి మండలం రాజుపాలెం వాలు కాలువ గండి పూడ్చివేత పనులు యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తున్నట్లు నీటిపారుదల శాఖ ఏఈ ఏలూరి శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల వరదల సమయంలో వాలు కాలువకు గండి పడింది. దీంతో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చొరవతో ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బసవ వీరబాబు పర్యవేక్షణలో గండి పూడ్చివేత పనులు చురుగ్గా సాగుతున్నాయని శ్రీనివాస్ తెలిపారు.గండి పూడ్చి వేత పనులను బుధవారం ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సూరిబాబు, మాజీ ఎంపీటీసీ గొడే దొరబాబు,నీటిపారుదల శాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శ్రీ జగన్మోహిని కేశవ స్వామి అన్నదాన ట్రస్ట్కు భక్తులు విరాళాలు

**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 24:** ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామం వేంచేసియున్న పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి అన్నదాన ట్రస్ట్కు భక్తులు ఉదారంగా విరాళాలు అందజేశారు. ఆత్రేయపురానికి చెందిన అద్దేపల్లి వెంకటేశ్వరరావు- మాణిక్యాంబ దంపతులు స్వామివారి అన్నదాన పథకం కోసం రూ.10,116 విరాళంగా సమర్పించారు.
అలాగే మచిలీపట్నానికి చెందిన కీ.శే. సాదు మాల్యాద్రి వారి జ్ఞాపకార్థం వారి భార్య రాధిక స్వామివారి అన్నదాన సేవకు రూ.5,116 విరాళంగా అందజేశారు. దాతల విరాళాల నేపథ్యంలో ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వేద పండితులు అవధాని వేద ఆశీర్వచనం చేసి దాతలను ఆశీర్వదించారు.
ఈ సందరరేగా ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ అన్నదాన సేవ మహొన్నతమైనదని, భక్తుల సహకారంతో ప్రతిరోజూ భక్తులకు అన్నప్రసాదం అందజేస్తున్నామని తెలిపారు. దాతల సహకారంతోనే ఈ సేవలు నిరంతరంగా కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం దాతలకు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి ఘనంగా సత్కరించారు.




## జనార్ధనస్వామి ఆలయానికి హుండీ సమర్పణ.



- వెత్సా సూరిబాబు దంపతుల దాతృత్వం

**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 24:** నవ జనార్ధన స్వామి ఆలయాల్లో ఒకటైన ఆలమూరులో వేంచేసియున్న శ్రీశ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి ఆలయానికి హుండీ సమర్పణ జరిగింది. గ్రామానికి చెందిన వ్యాపారవేత్త వెత్సా కోటి సూర్య ప్రకాశరావు (సూరిబాబు), అనంతలక్ష్మి దంపతులు బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు,ఈఓ బి.నరేంద్ర కుమార్ కు అందజేసారు. అనంతరం మంత్రోచ్ఛారేణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందరరేగా సూరిబాబు దంపతులను ఆలయ కమిటీ ఘనంగా సత్కరించి చిత్రపటాన్ని బహుకరించింది. ఈ ఓ బి.నరేంద్రకుమార్, సభ్యులు బొబ్బా రాంబాబు, ద్విభాష్యం సత్యలక్ష్మి, చిన్నం సుబ్బలక్ష్మి, అయినవిల్లి శ్రీనివాస్, కట్టా శ్రీనివాస్, సబ్బవరపు రావాయమ్మ, ధారా దుర్గాభవాని, గంగుల రాంబాబు, గుత్తుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు-ఐజి అశోక్ కుమార్

**గోపాలపురం,పెన్ పవర్ డిసెంబర్ 24:** ఏలూరు పోలీస్ రేంజ్ పరిధిలో రహదారుల ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఏలూరు రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ జివిజి అశోక్ కుమార్ అన్నారు. వార్షిక తనిఖీలలో భాగంగా గోపాలపురం పోలీస్ స్టేషన్ను సందర్శించి రికార్డులు పరిశీలించి సంత ృప్తి వ్యక్తం చేశారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐజి మాట్లాడారు. గత రెండు మూడు ఏళ్ల కంటే ప్రస్తుతం రహదారుల ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పట్టిందన్నారు. అలాగే నేరాల సంఖ్య సైతం గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించడానికి ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తున్నామన్నారు. రహదారుల్లో బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రయాణికులను అప్రమత్తం చేయనున్నమన్నారు. ఆ ప్రదేశాల్లో భారీ కేడ్లు,సైన్ బోర్డులను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించనున్నామన్నారు. అలాగే ప్రమాదాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ప్రజలు వివిధ వాహనాలపై ప్రయాణించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి అన్నారు. యువత మాదకద్రవ్యాలు వినియోగం అక్రమ రవాణా వంటి వాటికి పాల్పడవద్దని హితవు పలికారు. వాటి నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామన్నారు. మహిళల భద్రత విషయంలో పోలీస్ యంత్రాంగం ఎంతో బాధ్యతాయుతంగా పనిచేస్తూ వారికి రక్షణగా



నిలిచిందన్నారు. యువత చదువుపై ద ృష్టి పెట్టి వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. విరామ సమయంలో క్రీడల పై ఆసక్తి చూపే విధంగా వారికి అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రయాణికులు భద్రతా ప్రమాణాలను పాటిస్తే ఎవరికీ ఏ రకమైన ఇబ్బంది ఉండదు అన్నారు. కార్యక్రమంలో భాగంగా పోలీసు ఉన్నతాధికారులు ఐజి కి స్థానిక స్టేషన్ వద్ద ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్,అదనపు ఎస్పీ ఎన్బిఎం.మురళీక ృష?,డిఎస్పి జి.దేవకుమార్,సిఐ నాగేశ్వర్ నాయక్,అనసూరి శ్రీనివాస్,ఎస్ఐ కే.మనోహర్,శిక్షణ ఎస్ఐ శివ గణేష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో దాళ్వా పంటకు సరిపడా యూరియా నిల్వలు



- రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- అధిక ధరలకు యూరియా విక్రయిస్తే కఠిన చర్యలు
- జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్

**కాకినాడ/సామర్లకోట, పెన్ పవర్, డిసెంబర్ 24 :** కాకినాడ జిల్లాలో రబీ (దాళ్వా) సీజన్కు అవసరమైన యూరియా సరిపడా అందుబాటులో ఉందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ స్పష్టం చేశారు. బుధవారం సామర్లకోట మండలం జీ. మేడపాడు గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)లో యూరియా నిల్వలను వ్యవసాయ,సహకార శాఖ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి రైతులతో నేరుగా మాట్లాడి,యూరియా వినియోగంపై ఉన్న అపోహలను నివ ృత్తి చేశారు. ఈ సందరరేగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో దాళ్వా 2025 సీజన్లో అన్ని రకాల పంటలకు మొత్తం 35,576 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందన్నారు. జిల్లా కు ఈ దశలో 14,861 మెట్రిక్ టన్నుల అవసరం ఉండగా, ఇప్పటికే 11,483 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 5,490 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇందులో ప్రైవేట్ రిటైల్ డీలర్ల వద్ద 2,968 మెట్రిక్ టన్నులు, పీఏసీఎస్ల వద్ద 501 మెట్రిక్ టన్నులు, రైతు సేవా కేంద్రాల్లో 1,185 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ హోల్సేల్ డీలర్ల వద్ద 70 మెట్రిక్ టన్నులు, ఏపీ మార్క్ఫెడ్ వద్ద 766 మెట్రిక్ టన్నుల యూరియా ఉందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఎలాంటి ఎరువుల కొరత లేదని, రాబోయే పంటకాలంలో కూడా యూరియా కొరత రాకుండా అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. రైతులు యూరియా కొనుగోలు చేసే సమయంలో బస్తాపై ముద్రించిన ఎంఆర్పీ ధరను పరిశీలించి, అదే ధరకు కొనుగోలు చేయాలని,తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. సాంకేతికంగా అభివ ృద్ధి చేసిన నానో యూరియా,నానో డీఏపీ ఎరువులను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, ప్రస్తుతం రైతు సేవా కేంద్రాల్లో 722 లీటర్ల నానో యూరియా అందుబాటులో ఉందన్నారు. ఇవి సంప్రదాయ ఎరువులకు సమర్థవంతమైన ప్రత్యామ్నాయమని తెలిపారు. ఎవరైనా డీలర్లు నిబంధనలు ఉల్లంఘించి క ృత్రిమ కొరత స ృష్టించినా, ఎరువులను మళ్లింపు చేసినా, లేదా ఎంఆర్పీ కంటే అధిక ధరలకు విక్రయించినా, వారి లైసెన్సులను రద్దు చేసి ఎరువుల నియంత్రణ చట్టం-1985 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట మండలం వ్యవసాయ శాఖతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వాడపల్లి వేంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ను కలిసిన బీజేపీ నేతలు

**కొత్తపేట, పెన్ పవర్, డిసెంబర్24:** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం నూతన చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ధర్మకర్త సభ్యుడు శిష్టా సూర్య కుటుంబరావును బీజేపీ తూర్పుగోదావరి జిల్లా ప్రధానకార్యదర్శి శెట్టిపల్లి శివ నాగరాజు దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు గంధ్రోతు వీరగోవిందరావు తదితరులు దుస్వాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వెంకటరాజు, సూర్య కుటుంబరావు వీరిని ఈ నెల 29న జరిగే ప్రమాణ స్వీకార మహొత్సవానికి



హాజరుకావాలని ఆహ్వానించారు.

## టిడిపి మీడియా కోఆర్డినేటర్ గా రొంగల.



**గోపాలపురం,పెన్ పవర్ డిసెంబర్ 24**
రాజమహేంద్రవరం పార్లమెంట్ టిడిపి మీడియా కోఆర్డినేటర్ గా గోపాలపురం కి చెందిన రొంగల సత్యనారాయణ ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. గతంలో ఆయన టిడిపి గోపాలపురం మండల పార్టీ అధ్యక్షులుగా సుమారు నాలుగు సంవత్సరాలు పనిచేశారు. పార్టీ కష్టకాలంలో అండగా ఉండి జరిగిన ఎన్నికల్లో పార్టీ విజయానికి కీలకంగా మారారు. అయితే కష్టించి పనిచేసే వారికి పార్టీలో గుర్తింపు ఉందనడానికి సత్యనారాయణ నిదర్శనం. పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించిన టిడిపి అధిష్టానం ఈ పదవి కట్టబెట్టిందన్నారు. ఈ పదవి రావడానికి కారణం అయిన స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు కు,తూర్పుగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షులు బొడ్డు వెంకట రమణ చౌదరి తదితరులకు ఆయన క ృతజ్ఞతలు తెలిపారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలి-శ్రీరామ మూర్తి



**గోపాలపురం,పెన్ పవర్ డిసెంబర్ 24**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివ ృద్ధికి నాయకులు కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయాలని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగా శ్రీరామమూర్తి కోరారు. మండలంలోని చెరుకుమిల్లి గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ముళ్ళపూడి వివేక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందరరేగా జరిగిన సమావేశంలో శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలన్నారు. ఎంపీపీ సత్యనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన అభివ ృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను వారికి వివరించి చైతన్యవంతులను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాలు వేణు మ,మైనారిటీ సెల్ జిల్లా నాయకులు పఠాన్ ఆన్సర్ భాష,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ అమృత స్కూల్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 24:** జగ్గంపేట శ్రీ అమ ృత ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాస్టర్ బ్రహహమ్, లిల్లీ ముఖ్య అతిథులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తమ సందేశాన్ని పిల్లలకు అందించారు. పిల్లలు సాంస్క ృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ వేడుకల్లో స్కూల్ అధినేతలు లోవరాజు, శ్రీనివాస్, సంజయ్ కుమార్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు బోధనలు ప్రపంచమానవాళికి అనుచరనీయం

-క్రిస్మస్ వేడుకల్లో ముదునూరి మురళీ క ృష ంరాజు

**కిర్లంపూడి,పెన్ పవర్, డిసెంబర్ 24:** యేసుక్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి అనుచరణీయమని, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత,నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు,ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ క ృష?ంరాజు అన్నారు.బుధవారం ధర్మవరం బెతెస్థ యెరూషలేము దేవాలయంలో రెవ.అంబటి ఎలీషా, విశ్వాసమ్మ (పాప) ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలో మురళీ క ృష ంరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి,కొవ్వొత్తులు వెలిగించి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మురళీ క ృష ంరాజు మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి ప్రేమ,దయ,కరుణ పంచిన మహనీయుడు ఏసుక్రీస్తు అన్నారు.కుల,మత,వర బేధాలు లేకుండా మెలగడమే క్రైస్తవమన్నారు.క్రైస్తవ విశ్వాసులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యెరూషలేము దేవాలయం దైవసన్నిధి స్వస్థతశాల బిషప్ పి. జ్ఞానరాజు,కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు, యాళ్ల నాగు,అంబటి కిషోర్ ,యెరూషలేము దేవాలయం కమిటీ ఏసుబాబు,జువ్వల ముసలయ్య,అంబటి గణేష్,మడికి సభ్యులు, యూత్, దైవజనులు తదితరులు పాల్గొన్నారు



# అటల్ బిహారీ వాజపేయి సత జయంతి సందరరేగా స్వఛ్ఛభారత్ కార్యక్రమం

* అటల్ జి విగ్రహాల వద్ద ముగ్గులు, దీపాల ప్రదర్శన



**కాజులూరు, పెన్ పవర్, డిసెంబర్ 24 :** భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి సత జయంతిని పురస్కరించుకుని కాజులూరు మండలం కాజులూరు గ్రామంలో ఉన్న అటల్ జీ విగ్రహాల వద్ద బుధవారం సాయంత్రం స్వఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందరరేగా విగ్రహాల పరిసరాలను శుభ్రపరిచి, ముగ్గులు వేసి, దీపాలు వెలిగించి అటల్ జీకి ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమం సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమై శ్రద్ధా భక్తులతో కొనసాగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుణ్య మంతుల శివాజీ, మండల ప్రధాన కార్యదర్శులు వాసంశెట్టి రామక ృష?, నిమ్మన రాజేష్,సీనియర్ నాయకు లు బండారి సత్యనారాయణ, ఓబీసీ మండల అధ్యక్షులు జక్కా శ్రీను పాల్గొని అటల్ బిహారీ వాజపేయి గారి దేశ సేవలను స్మరించుకున్నారు.అలాగే పలువురు పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జ్యోతుల నవీన్‌కు శుభాకాంక్షల వెల్లువ

మర్యాదపూర్వకంగా కలిసి అభినందించిన నులుకుర్తి వెంకటేశ్వరరావు



**కాకినాడ రూరల్, పెన్ పవర్,డిసెంబర్ 24 :**
తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా వరుసగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన జ్యోతుల నవీన్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీపై ఆయనకున్న పట్టు, కార్యకర్తలతో సమన్వయం చేయడంలో చూపుతున్న చొరవను గుర్తించిన అధిష్టానం మరోసారి నవీన్‌పై నమ్మకం ఉంచడంతో జిల్లాలోని కీలక నాయకులు ఆయనను కలిసి అభినందనలు తెలియజేస్తున్నారు.బుధ వారం కాకినాడలోని శశికాంత్ నగర్ నివాసంలో జ్యోతుల నవీన్‌ను కాకినాడ రూరల్ టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ నులుకుర్తి వెంకటే శ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందరరేగా రెండోసారి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన శుభసందరరేగా ఆయనను శాలువాతో సత్కరించి,పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈసందరరేగా నులుకుర్తి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ,ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో జ్యోతుల కుటుంబానికి ఉన్న విశిష్ట స్థానం, పార్టీ అభివ ృద్ధికి జ్యోతుల నవీన్ చేస్తున్న క ృషిని కొనియాడారు.నవీన్ నాయకత్వం లో కాకినాడ జిల్లాలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.భవిష్య త్తులో జ్యోతుల నవీన్ మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించిన నులుకుర్తి,రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో నవీన్ దిశానిర్దేశం కార్యకర్తలకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నులుకుర్తి వెంకటేశ్వర రావుతో పాటు మేకా లక్ష్మణరావు, బూరిగ ఆశీర్వాదం, రాందేవ్ సీతయ్య దొర, కొండా వినాయక్, దమ్ము నూకరాజు తదితర నాయకులు పాల్గొని జ్యోతుల నవీన్‌కు తమ మద్దతు, అభినందనలు తెలియజేశారు.

# అన్నమ్మఘాటి పార్కు సమగ్ర అభివృద్ధికి చర్యలు

* ప్రజలకు అనుకూలంగా మౌళిక వసతుల కల్పన
* ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ



**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 24 :**
కాకినాడ నగరంలోని అన్నమ్మ ఘాటి పార్కును అన్ని విధాలుగా అభివ ృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని కాకినాడ నగరపాలక సంస్థ ఇన్‌చార్జీ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఆయన అన్నమ్మఘాటి పార్కును సంబంధిత అధికారు లతో కలిసి పరిశీలించారు.ఈ సందరరేగా పార్కులో ప్రస్తుతం ఉన్న సదుపాయాలు, మౌళిక వసతుల స్థితిగతులను సమీక్షించారు.స్థానిక నాయకులు భద్రం మాస్టర్ పార్కులో అవసరమైన మౌళిక సదుపాయాల వివరాలను కమిషనర్ ద ృష్టికి తీసుకువచ్చారు.ప్రధానంగా పార్కులో త్రాగునీటి కుళాయిల ఏర్పాటు, మరుగుదొడ్ల (టాయిలెట్లు) సౌకర్యాలు, జిమ్‌కు సంబంధించిన పరికరాల మరమ్మతులు, వాకింగ్ ట్రాక్ అభివ ృద్ధి వంటి అంశాలపై కమిషనర్‌కు వివరించారు. అలాగే పార్కులో ఏర్పాటు చేసిన బుద్ధుని విగ్రహాన్ని కూడా ఆయన పరిశీలించారు.ఈ సందరరేగా ఇన్‌చార్జీ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, అన్నమ్మఘాటి పార్కు అభివ ృద్ధికి నగరపాలక సంస్థ క ృషి చేస్తోందని తెలిపారు. ప్రజలకు అనుకూలంగా పార్కులో అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలను కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జీ కమిషనర్ వెంట అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, ఎస్.ఈ. పి. వెంకట్రావు,హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ప ృధ్వీచరణ్,ఈఈ ఆదినారాయణ, వాటర్ వర్క్స్ డీఈ లక్ష్మీనారా యణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్



* ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు వింటున్నాం
* సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

**కాకినాడ ,పెన్ పవర్ డిసెంబర్ 24:** ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను ప్రత్యక్షంగా విని, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలనే లక్ష్యంతో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు స్పష్టం చేశారు. వారం రోజుల పాటు కొనసాగుతున్న ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలపై స్పష్టత తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.కాకినాడ జగన్నాధపురంలోని చర్చ్ స్క్వేర్ పార్కు ఆవరణలో 14, 15, 16, 17, 18 డివిజన్లకు సంబంధించిన ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పాల్గొనగా, ఆయా డివిజన్లకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను ఇన్‌చార్జీ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ దృష్టికి తీసుకొచ్చారు.ప్రజల నుంచి అధిక సంఖ్యలో ఇల్లు - స్థలాల మంజూరు, వ ృద్ధాప్య పింఛన్లు, దివ్యాంగుల పింఛన్లు, వంటరి మహిళల పింఛన్లు, రేషన్ కార్డుల్లో పేరు మార్పులు, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి అంశాలపై అర్జీలు అందాయి. అదేవిధంగా దోమల బెడద, వీధి కుక్కల సమస్య, డ్రైనేజీ నిర్మాణం తదితర ప్రజా సమస్యలపై కూడా ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ,ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వెంటనే పరిష్కరించే విధంగా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలతో ప్రత్యక్ష సంభాషణ ద్వారా పాలన మరింత సమర్థవంతంగా సాగుతుందని ఆయన పేర్కొన్నారు.ఇన్‌చార్జీ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారా యణ మాట్లాడుతూ, రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రజల సమక్షంలో సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ప్రజాదర్బార్ నిర్వహించడం ద్వారా కాకినాడ నగరానికి,సిటీ ఎమ్మెల్యేకు మంచి గుర్తింపు లభించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, ఎస్ఈ పి. వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ప ృధ్వీచరణ్, డీసీపీ క ృషా?రావు, ఏసీపీ శ్రీధర్, టీపీఆర్వో శైలజ, మేనేజర్ సీతారాం, సెక్రటరీ లక్ష్మీ, అకౌంటెంట్ రామశాస్త్రి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరంకుశ, గుడ్డి ప్రభుత్వాన్ని మేల్కొల్పడానికి సామూహిక ఆమరణ నిరవధిక నిరాహార దీక్ష

**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 24:** నిరంకుశ, గుడ్డి ప్రభుత్వాన్ని మేల్కొల్పడానికి సామూహిక ఆమరణ నిరవధిక నిరాహార దీక్షల్లో ప్రజల పక్షాన పోరాడే అన్ని పార్టీలు, స్వఛ్ఛంద సంస్థలు ఉత్సహవంతులైన యువత పాల్గొనాలని జగ్గంపేట కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మరోతి శివ గణేష్ అన్నారు. బుధవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. జగ్గంపేట నియోజకవర్గంలో ప్రజా ఆరోగ్యానికి విఘాతం కలిగించే మరియు ప్రజా జీవనోపాధికి అవసరమైన 5 ప్రధాన సమస్యలపై మాట్లాడారు. గోకవరమండలం గుమ్మళ్ల దొడ్డి అస్సాగో పరిశ్రమ నిర్వహణ నిలుపుదల, పరిసర గ్రామాల ప్రజలపై బనాయించించిన అక్రమ క్రిమినల్ కేసులు ఎత్తివేయుట, జగ్గంపేట మండలం జగ్గంపేట, మామిడాడ గ్రామాల్లో నిర్వహిస్తున్న దేవి ఫిషరీస్, రాజ్య లక్ష్మీ మెరైన్స్ కాలుష్య పరిశ్రమలు విడుదల చేస్తున్న వ్యర్థాల నుండి ఏలేరు జలాశయం, ఏలేరు ఆయకట్టు భూములు మరియు భూ గరోజలాలు సంరక్షణ కోసం సంబంధిత పరిశ్రమల నిర్వహణ నిలుపుదల చేయుటకు డిమాండ్, ఏలేరు ఆధునీకరణ మరియు ఏలేరు వరద బాధితులకు నష్ట పరిహారం కొరకు ప్రభుత్వం 3 వేల కోట్లు విడుదల చేయాలని డిమాండ్, పుష్కర ఎత్తిపోతల పథకం తాళ్లూరు లిఫ్ట్ ఆయకట్టు ప్రాంత రైతులకు అప్రకటిత క్రాప్ హాలిడే వల్ల 2023- 2024, 2024-2025, 2025-2026 సంవత్సరాలకు గాను నష్టపోయిన మొత్తం 3 సంవత్సరాలకు నష్టపరిహారం క్రింద ఎకరాకు 30 వేలు చొప్పున మూడు సంత్సరాలకు 90 వేలు అనగా మొత్తం సుమారు 300 కోట్లు మరియు ఆధునీకరణ మరియు చివర భూములను స్థిరీకరించడం కోసం 100 కోట్లు మంజూరుతో కలిపి మొత్తం 400 కోట్లు కేటాయింపు కోసం డిమాండ్, మెట్ట ప్రాంతమైన గండేపల్లి మండలంలో మెజారిటీ రైతులు బోరు బావులపై ఆధారపడిన సందరరేగా ఎల్లమిల్లి లో జెట్టి గ్రానైట్స్ పేరుతో భూగరరేలో హై ఫ్రీక్వెన్సీ బ్లాస్టింగ్ చేస్తూ మైనింగ్ చేయడం వల్ల వ్యవసాయ పంపు సెట్లు ఆ ప్రాంతమంతా కూలిపోతున్నందున మైనింగ్ నిర్వహణ నిలుపుదల చేయాలని,హ్యూద్రోగ బారిన పడిన వారికి నష్టపరిహారం డిమాండ్ చేస్తున్నామన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో ఈ 5 సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దిగి వచ్చేవరకు నిరసనలు, పరిమిత నిరాహార దీక్షలు, తదనంతరం ఆమరణ నిరవధిక నిరాహార దీక్షలు జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్ ఆధ్వర్యంలో అమలు చెయ్యాలని జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నిర?యించిందన్నారు. కావున భావ సారూప్యత కలిగిన రాజకీయ పార్టీలు, స్వచంద సంస్థలు, ఉత్సాహం కలిగిన పౌరులందరూ పాల్గొనాలని శివ గణేష్ కోరారు.



# జొన్నాడ కాలువ పరిశుభ్రతకు చర్యలు.

* చింతలూరు నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్.



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 24:** మండలంలోని జొన్నాడ ప్రధాన పంట కాలువ పరిశుభ్రతకు చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం చర్యలు చేపట్టారు. తన సొంత నిధులతో భారీ ప్రోక్లైన్ ఏర్పాటుచేసి పంట కాలువలోని గుర్రపు డెక్క, తూడు, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగింపులు ఆయన పర్యవేక్షణలో చేపట్టారు. ఈ సందరరేగా శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కొత్తపేట రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో పి.శ్రీకర్ రబీ సాగుకు పంట కాలువలు పరిశుభ్రత కోసం సమీక్ష సమావేశం నిర్వహించారు. దీని సారాంశం ప్రకారం రైతాంగానికి ఏటువంటి ఆటంకం కలుగకుండా సాగునీటిని అందించాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. దీనిపై ఇప్పటికే కాలువల పరిశుభ్రతకు ఖర్చు చేసిన నిధులు విడుదల కాలేదని ఆర్థికంగా ఇబ్బందులు నీటి సంఘ ప్రతినిధులు ఎదుర్కొంటున్నట్లు ఆర్డీవోకు శ్రీనివాస్ వివరించానన్నారు. గత ఏడాది కాలంలో పంట కాలువల పరిశుభ్రతకు వెచ్చించిన మా సొంత నిధులు విడుదల చేయాలని ఆర్డీవోకు వివరించినట్లు ఆయన తెలిపారు. దీనిపై ఆర్డీవో సానుకూలంగా స్పందించారని జిల్లా కలెక్టర్ ద ృష్టికి తీసుకొని వెళ్లి పాత బకాయిలతో పాటు కొత్త నిధులు విడుదలకు క ృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే రాబోయే కాలంలో స్థానిక సంస్థల ద్వారా వచ్చే చెత్తను పంట కాలవలో వేయకుండా ప్రత్యేక చర్యలు తీసుకుని డస్ట్ బిన్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పంచాయతీ అధికారులతో మాట్లాడినట్లు కూడా ఆయన తెలిపారు. అలాగే స్థానిక ప్రజలు కూడా సహకరిస్తూ ఈ డస్ట్ బిన్ లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రైతు యూరియా కార్డుల పంపిణి



**కాకినాడ రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 24 :**
కొవ్వూరు, తూరంగి గ్రామాలకు చెందిన రైతులకు యూరియా ఎరువుల సరఫరా కోసం ప్రభుత్వం మరియు వ్యవసాయ శాఖ జారీ చేసిన రైతు యూరియా కార్డుల పంపిణీ కార్యక్రమం బుధవారం కొవ్వూరు రైతు సేవా కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రెసిడెంట్ పిల్లి చక్రారావు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ రూరల్ మండల జనసేన పార్టీ అధ్యక్షులు కరెడ్ల గోవిందు హాజరై రైతులకు యూరియా కార్డులు పంపిణీ చేశారు.ఈ సందరరేగా తూరంగి గ్రామానికి 242 కార్డులు, కొవ్వూరు గ్రామానికి 420 కార్డులు మొత్తం 662 రైతు యూరియా కార్డులు అందజేయడం జరిగింది.ఈ కార్డుల ద్వారా రైతులు రైతు భరోసా కేంద్రాలు, సహకార సంఘాలు మరియు ఎరువుల దుకాణాల్లో యూరియాను సులభంగా పొందవచ్చని ఆయన వివరించారు.ఈ సందరరేగా కొవ్వూరు, తూరంగి రైతులు రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీకి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు సింగం బాబ్జి,జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు ముమ్మిడి వెంకటరావు,తూరంగి జనసేన మాజీ ఎంపీటీసీ పితాని వెంకట రాము, ఏడీ దుర్గాలక్ష్మి, బీసీఎల్ ఏడీ ప్రశాంతి, ఏవో సత్యనారాయణ,వీఏఏ వెంకటరమణ, రైతులు మేర్నడి దొరబాబు,ఊబా భద్రం, పిల్లి సూర్యప్రకాష్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు తదితర రైతులు పాల్గొన్నారు.

# ఆదిత్య కళాశాలలో ఘనంగా జాతీయ దంత వైద్యుల దినోత్సవం

* ఒక మంచి చిరునవ్వు ఆత్మవిశ్వాసానికి చిహ్నం
* డాక్టర్ అడ్డాల సత్యనారాయణ

**కాకినాడ పెన్ పవర్, డిసెంబర్ 24::** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ దంత వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడకు చెందిన ప్రముఖ దంత వైద్యుడు డాక్టర్ అడ్డాల సత్యనారాయణను కళాశాల కోఆర్డినేటర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్.ఎన్. నాయుడు ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఈ.వి.ఎల్.ఎన్. నాయుడు మాట్లాడుతూ,డాక్టర్ అడ్డాల సత్యనారాయణ కేవలం దంత వైద్యునిగానే కాకుండా సామాజిక సేవకుడిగా కూడా విశేష గుర్తింపు పొందారని తెలిపారు. ఆయన రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉత్తమ దంత వైద్యుని పురస్కారాన్ని రెండు పర్యాయాలు అందుకున్నారని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వంటి సంస్థల ద్వారా 3,000కి పైగా ఉచిత ఆరోగ్య శిబిరాలను నిర్వహించారని వివరించారు.
27 సంవత్సరాలకు పైగా దంత వైద్య రంగంలో అనుభవం ఉన్న డాక్టర్ అడ్డాల గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ముందుంటారని చెప్పారు. వైద్య వృత్తితో పాటు పర్యావరణ పరిరక్షణ, పొగాకు రహిత సమాజం, క్యాన్సర్ నివారణ అవగాహన శిబిరాలు, రక్తదాన ప్రోత్సాహం, విద్యార్థులకు మార్గనిర్దేశం చేసే కార్యక్రమాల్లో ఆయన చురుకైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. భారతదేశంలో ప్రతి ఏటా డిసెంబర్ 24న జాతీయ దంత వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటామని గుర్తుచేస్తూ, అందమైన చిరునవ్వును అందించే దంత వైద్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ, మన మొత్తం ఆరోగ్యానికి నోటి ఆరోగ్యం కీలకమని, ప్రజల్లో దంత ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. దంత సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.రోజుకు రెండుసార్లు బ్రష్ చేయడం వల్ల పళ్లపై పాచి చేరకుండా ఉంటుందని, ఫ్లాసింగ్ ద్వారా పళ్ల మధ్య ఇరుక్కున్న ఆహారం తొలగుతుందని, చక్కెర పదార్థాలను తగ్గించడం వల్ల పిప్పి పళ్లు రాకుండా ఉంటాయని వివరించారు. క్రమం తప్పకుండా చెకప్ చేయడం ద్వారా దంత సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య కళాశాల ఉపాధ్యాయులు తేజేశ్వరరావుతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# ప్రకృతి వ్యవసాయంతో ఎన్నో లాభాలు -తాతారావు

**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 24.**
రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని చేసి తద్వారా ప్రజలకు ఆరోగ్యాన్ని అందించడంతోపాటు అధిక లాభాలను పొందాలని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ తాతారావు అన్నారు. మండలంలోని కోమటికుంట గ్రామ శివారులో ఓదలకుంట గ్రామానికి చెందిన ఆదర్శ రైతు గెడా జోగేంద్ర ప్రసాద్ పొలంలో ఏర్పాటుచేసిన బెల్లం బట్టిని తాతారావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆకు కాయకూరలు తదితర పంటలను తినడం ద్వారా ప్రజలు ఎంతో ఆరోగ్యంగా ఉంటారు అన్నారు. ప్రస్తుతం పలు పంటలకు విచ్చలవిడిగా రసాయనక ఎరువులు వాడడం వల్ల ప్రజలు ఎన్నో రకాల రుగ్మతలకు గురవుతున్నారు అన్నారు. వాటి నుండి మనల్ని మనం కాపాడుకోవాలి అంటే తప్పనిసరిగా వకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలను తినాలి అన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పండించిన ఆకు కాయకూరలు బెల్లం తదితర వస్తువుల్ని గోపాలపురం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రతి సోమవారం విక్రయిస్తున్నారని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన సిరుగుతో తయారుచేసిన బెల్లాన్ని ఆహారంలో భాగంగా తీసుకోవడం



ద్వారా ఎంతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. కల్తీ లేని నాణ్యమైన ఈ బెల్లాన్ని చైతు విక్రయించనున్నామన్నారు. సిబ్బందికి ఆకు కాయ కూరలు సంబంధించిన విత్తనాలను ఏటీఎం పద్ధతిలో ఎలా నాటాలి అనే విషయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా ప్రాజెక్టు అధికారి వల్లి, సతీష్, సిబ్బంది వరలక్ష్మి, శ్రీనివాస్, సత్యనారాయణ, అరుణ గోపాలపురం, దేవరపల్లి మండలాలలోని ఏవో లు హెచ్ఎలు రైతులు పాల్గొన్నారు.

## పిసా చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

- ఎంపీడీవో లక్ష్మణరావు




**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 24:**గిరిజన ప్రాంతాల్లోని గ్రామాల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన పీసా చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో లక్ష్మణరావు సూచించారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కలుముల అక్కమ్మ అధ్యక్షతన పిసా మహోత్సవ గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రజలందరికీ పిసా చట్టంపై అవగాహన కల్పిస్తూ గిరిజనులు అందరూ కూడా వారి యొక్క హక్కులు తెలుసుకుని చట్టాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగాదేవి, ఉపసర్పంచ్ వెంకటేశ్వర్ల దొర ,పీసా ఉపాధ్యక్షుడు శివరామక ృష?, కార్యదర్శి చిన్ని బాబు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ శ్రీనివాస్ ,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కూటమి నాయకులు బుల్లియమ్మ ,పావని, కుమారి ,పలువురు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో "వియోన్-2025" కార్యక్రమం

- మేకిన్ ఇండియాలో యువత భాగస్వామ్యం కావాలి
- అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు




**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 24:**ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో "వియోన్-2025" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు తెలిపారు.ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి డాక్టర్ నాయుడు అధ్యక్షత వహించి మాట్లాడుతూ,విద్యార్థులు తరగతి గదిలో బోధించే పాఠాలకు మాత్రమే పరిమితం కాకుండా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా నైపుణ్యాలను అభివ ృద్ధి చేసుకోవాలని సూచించారు.చదువుతో పాటు బహుముఖ ప్రజ్ఞాశాలుగా ఎదగాలని, మేకిన్ ఇండియా కార్యక్రమంలో యువత భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ఆదిత్య కళాశాల పూర్వ విద్యార్థులు, డిలైట్ కంపెనీ స్ట్రాటజిక్ అనలిస్ట్ కర్రి మౌనిక, ఎల్‌టీఐ మైండ్‌ట్రీ కంపెనీ సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కోణాల మౌనిక ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వారు మాట్లాడుతూ, ఐటీ రంగంలో తీవ్రమైన పోటీ ఉన్నందున విద్యార్థులు సర్టిఫికేషన్లు, ప్రాజెక్టులు, కోడింగ్ వంటి అంశాలలో తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడం చాలా అవసరమని తెలిపారు.మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా అంతే ముఖ్యమని, నేర్చుకున్న అంశాలను గమనిస్తూ నిరంతర అభ్యాసాన్ని కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కంప్యూటర్ సైన్స్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ,కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి వివిఎన్ కుమార్‌తో పాటు అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా డా. దేగల నాగేంద్ర జన్మదినోత్సవ వేడుకలు

- గొల్లపాలెం తిరుమల ఫంక్షన్ హాల్‌లో యువత సందడి



**కాజులూరు, పెన్ పవర్ డిసెంబర్ 24:**కాజులూరు మండల పరిధిలోని గొల్లపాలెం గ్రామంలో ఉన్న తిరుమల ఫంక్షన్ హాల్‌లో జనసేన పార్టీ యువ నాయకులు, తిరుమల ఫంక్షన్ హాల్ అధినేత డా. దేగల నాగేంద్ర జన్మదినోత్సవ వేడుకలను బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు.డా. దేగల నాగేంద్ర పుట్టినరోజు వేడుకలు బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమల వేణి, జనసేన నాయకులు, నాగేంద్ర అభిమానుల నడుమ ఉత్సాహ భరితంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూటమి నాయకులు గుబ్బల యేసు రాజు,తోట కృష్ణ,నల్లమిల్లి ఈశ్వర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.పుట్టినరోజు సందర్భంగా సర్పంచ్ తిరుమల వేణి, కూటమి నాయకుల సమక్షం లో డా. దేగల నాగేంద్ర భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన నాయకులు,అభిమానులకు విందు ఏర్పాటు చేశారు. తిరుమల ఫంక్షన్ హాల్ వద్ద యువత సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో దేగల అబ్బు, వడ్డీ శ్రీను తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని డా. దేగల నాగేంద్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అంకితభావంతో, నిజాయితీతో పనిచేస్తూ అందరి ప్రేమ, విశ్వాసాన్ని గెలుచుకున్న డా. దేగల నాగేంద్ర జన్మదిన వేడుకలు గౌరవప్రదంగా,ఆహ్లాదకర వాతావరణంలోనిర్వహించబడ్డాయి.

## బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా కోశాధికారిగా సత్యనారాయణమ్మ



**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 24:**బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా రాష్ట్ర కోశాధికారిగా గంగవరం కు చెందిన కుంజం సత్యనారాయణమ్మ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి పార్టీలో కార్యకర్తగా పనిచేస్తూ అహర్నిశలు పార్టీ నిబంధనలు కట్టుబడి పార్టీ బలోపేతానికి క ృషి చేసిన తనను రాష్ట్రస్థాయి పదవి లో నియమించడం పట్ల ఆమె రాష్ట్ర, జిల్లా అధిష్టానానికి క ృతజ్ఞతలు తెలిపారు. సత్యనారాయణమ్మను గిరిజన మోర్చా రాష్ట్ర కోశాధికారిగా నియమించడం పట్ల పలువురు బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేయగా కూటమి నాయకులు అభినందనలు తెలిపారు.

## అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**జిల్లా పోలీసు సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ**



**అనకాపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 24 :** లోక రక్షకుడు ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని, అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను జిల్లా పోలీసు కార్యాలయ మినిస్టీరియల్ సిబ్బంది ఆధ్వర్యంలో సంతోషకరమైన వాతావరణంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేసి జిల్లా పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యాలయం మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడింది.

ఈ సందరర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ శాంతి, సంతోషం, త్యాగం మరియు కరుణకు ప్రతీక అని పేర్కొన్నారు. ఏసుక్రీస్తు మానవాళికి ప్రేమ, క్షమ, సహనం, నిస్వార్థ సేవ వంటి మహనీయ విలువలను బోధించారని తెలిపారు. సాటి మనుషుల పట్ల ప్రేమను, నిస్సహాయుల పట్ల కరుణను పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పోలీసు శాఖలో పని చేసే ప్రతి సిబ్బంది కుటుంబ సమేతంగా ఈ పండుగను ఆనందోత్సాహాలతో, ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. సేవా భావంతో పనిచేస్తున్న పోలీసు సిబ్బంది సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఎస్పీ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఆర్.ఐ మన్మధరావు, ఆఫీస్ సూపరింటెండెంట్ దేవరాజు, జిల్లా పోలీసు కార్యాలయ మినిస్టీరియల్ సిబ్బంది తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. పండుగ సందరర్భంగా పోలీసు సిబ్బందిలో ఉత్సాహం వెల్లివిరిసింది.

## నాతవరం అటవీ ప్రాంతంలో అక్రమ మద్యం తయారీపై భారీ దాడులు



- 12 వందలు లీటర్ల ఎఫ్.జే. వాష్ ధ్వంసం
- జిల్లా ఎస్పీ ఆదేశాలతో సంయుక్త చర్యలు

**అనకాపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 24 :** స్థానిక అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో అక్రమ మద్యం తయారీపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి. శ్రీనివాసరావు పర్యవేక్షణలో నాతవరం ఎస్సై వై. తారకేశ్వరరావు నేత ృత్వంలో పోలీసు సిబ్బంది, ఎక్సైజ్ అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించారు. నమ్మదగిన సమాచారం మేరకు ఈ రోజు ఉదయం నాతవరం మండలం పరిధిలోని పడిమికొండ అటవీ ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన అధికారులు, అక్రమంగా మద్యం తయారీకి ఉపయోగిస్తున్న 12 డ్రమ్స్‌లో నిల్వ ఉంచిన సుమారు 1200 లీటర్ల ఎఫ్.జే. వాష్ను గుర్తించారు. వెంటనే అక్కడికక్కడే వాటిని పూర్తిగా ధ్వంసం చేశారు.

అటవీ ప్రాంతాలను కేంద్రంగా చేసుకుని కొంతమంది అక్రమంగా మద్యం తయారీకి పాల్పడుతున్నారని సమాచారం అందడంతో ఈ దాడులు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. అక్రమ మద్యం వల్ల ప్రజారోగ్యానికి తీవ్ర ప్రమాదం ఏర్పడుతుందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో యువత, పేదల జీవనంపై దుష్ప్రభావం పడుతుందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు.

అక్రమ మద్యం తయారీ, రవాణా, విక్రయాలపై జిల్లా వ్యాప్తంగా నిరంతర నిఘా కొనసాగుతుందని పోలీసులు స్పష్టం చేశారు. ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, తమ పరిసరాల్లో అక్రమ మద్యం తయారీ లేదా ఇతర అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన ప్రజలు భయపడకుండా తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా పోలీసులు కోరారు. ప్రజల సహకారంతోనే అక్రమ కార్యకలాపాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయగలమని తెలిపారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న భారత యువ క్రికెటర్ శ్రీచరణి



**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 24 :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింహాచలం శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానాన్ని భారత యువ క్రికెటర్ శ్రీచరణి బుధవారం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. సింహగిరిపై కొలువై ఉన్న స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

ఆలయానికి చేరుకున్న శ్రీచరణికి దేవస్థానం సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు సాదర స్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయాలను అనుసరిస్తూ ముందుగా భక్తుల నమ్మకమైన కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని అనంతరం గరాలేయంలో ప్రవేశించారు.

గరాలేయంలో శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సందరరేగా ఆలయ అర్చకులు స్వామివారి మహిమ, క్షేత్ర వైశిష్ట్యాన్ని శ్రీచరణికి వివరించారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు వేద మంత్రోచ్ఛారణలతో ఆమెకు వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందరరేగా ఏఈఓ కె. తిరుమలేశ్వరరావు స్వామివారి శేష వస్త్రాన్ని శ్రీచరణికి కప్పి, ఆలయ ప్రసాదాలను అందజేశారు. భారత క్రికెట్ జట్టులో మరింతగా రాణించి, దేశానికి మరిన్ని విజయాలు సాధించాలని ఆలయ పండితులు, అధికారులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, క్రీడాసూర్తి సమన్వయంగా సాగిన ఈ దర్శనం భక్తుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# క్రిస్టమస్ శుభాకాంక్షలు

**ఏసుక్రీస్తు దీవెనలు ప్రజలందరిపై ఉండాలని అ కోరుతూ:టిడిపి నాయకులు కాకి గంగరాజు**



**విశాఖ తూర్పు,పెన్ పవర్, డిసెంబర్ 24:** ఏసుక్రీస్తు జన్మదిన సందరరేగా క్రైస్తవ సోదరులకు వార్డు ప్రజలకు శ్రేయోభిలాషులకు, రాజు క్యాటరింగ్, వి జ్యువలరీ మార్ట్ 11వ వార్డు టిడిపి నాయకులు రాఖీ గంగరాజు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీస్తు మార్గం శాంతి మార్గమని, క్షమించే గుణముగల ఆయన జన్మదిన పురస్కరించుకుని ప్రపంచం మొత్తం తరిస్తుందని రానున్న రోజులలో అందరికీ మంచి జరగాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నానని అన్నారు.

## కాకినాడ పార్లమెంటరీ కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా చదరం చంటిబాబు.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 24:**కాకినాడ పార్లమెంటరీ కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ సభ్యులు చదరం చంటిబాబు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కార్యాలయం నుండి నియామకాలు వెలువడ్డాయి.చదరం చంటిబాబు జగపతినగరం ఎంపిటిసిగా కిర్లంపూడి మండలం తెలుగుదేశం అధ్యక్షులుగా పనిచేసారు.చంటిబాబు పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ లు జగ్గంపేట అభివృద్ధి కమిటీ స్థానం కల్పించారు. ఈ పదవిలో కొనసాగుతుండగానే మళ్ళీ కాకినాడ పార్లమెంటరీ కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి నియమించారు. చంటిబాబు నియామకం పట్ల మండలంలోని పలువురు టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## క్రిస్మస్ వేడుకలకు వాసుపల్లి గణేష్ కుమార్ ఆర్థిక చేయూత



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 24 :**దక్షిణ నియోజకవర్గం 34వ వార్డు కొబ్బరి తోట లో నిర్వహించనున్న క్రిస్మస్ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ.5,000 విరాళం అందజేశారు. ఆసీలమె ట్టలోని తన కార్యాలయంలో క్రిస్మస్ వేడుకల నిర్వాహకులకు సొంత నిధులతో సమకూర్చిన నగదును అందజేసి, వారికి క్రిస్మస్ శు భాకాం క్షలు తెలిపారు.ఈ సందరరేగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ప్రేమ, ఆప్యా యత, సేవకు జీసస్ క్రీస్తు ఆదర్శమని అన్నారు. క్రిస్టియన్ సోదరులతో తనకు విడదీయరాని బంధం ఉందని పేర్కొన్నారు. క్రిస్మస్ పర్వది నాన్ని పురస్కరించుకొని పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో పాటు దక్షిణ నియోజకవ ర్గంలోని క్రిస్టియన్ సోదరీ,సోదరులకు శుభాకాం క్షలు తెలియజేశారు.దక్షిణ నియోజకవర్గం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే ప్రత్యేక గుర్తింపు పొందిందని, అన్ని మతాల సమ్మేళనంతో శాంతియుత సహజీవనానికి నిలువెత్తు నిదర్శనంగా ఉందని అన్నారు. పురాతనమైన మూడు కొండల ప్రాంతంలో క్రిస్టియన్, హిందూ, ముస్లిం దేవాలయాలు ఒకేచోట ఉండటం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొ న్నారు. అలాంటి నియోజకవర్గంలో క్రిస్మస్ వేడుకలు ఇప్పటికే అంబరాన్నంటుతున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో లండా రమణ, లింగం శ్రీనివాస్, జ్యోతి, గరికిన వెంకటేష్, దూడ అప్పారావు, అంబటి అప్పలరాజు, గోవింద్, వైట్ రాజేష్, దానియమ్మ, జానకమ్మ, దేవి, దాసు తేజారత్నం, కళ్యాణ్, లక్ష్మి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.